RNI No. APTEL/2009/28868


# సిటిజన్ టైమ్స్

తెలుగు దినపత్రిక

ప్రజా సమస్యలపై పోరాటమే మా లక్ష్యం

CITIZEN TIMES TELUGU DAILY

VOLUME: 17 | సంపుటి : 17 | ISSUE: 250 | సంచిక : 250 | EDITOR: KANCHERLA SANDEEP KUMAR | ఎడిటర్: కంచర్ల సందీప్ కుమార్ | VISAKHAPATNAM | విశాఖపట్నం | 5-4-2026 | Pages: 8 | పేజీలు : 8 | Rs: 2/- | రూ: 2/-



### అమరావతి పనుల్లో వేగం పెంచండి..

# గడువులో రాజీ లేదు

### కాంట్రాక్ట్ సంస్థల తీరుపై సీఎం తీవ్ర అసంతృప్తి



**అమరావతి, సిటిజన్ టైమ్స్**

అమరావతిని ఫ్యూచర్ సిటీగా నిర్మించాలనే ప్రభుత్వ ఆలోచనను క్షేత్ర స్థాయిలో అమలు చేసి చూపించాల్సిన బాధ్యత నిర్మాణ సంస్థలదేనని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. కాస్ట్ ఎఫెక్టివ్ చర్యలు తీసుకోవడంతోపాటు నాణ్యతతో నిర్మాణాలు ఉండాలని ఆయన తేల్చిచెప్పారు. రాజధాని నిర్మాణ పనులపై సీఎం చంద్రబాబు ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. మంత్రి నారాయణ, సీఆర్‌డీఏ, ఏడీసీ ఉన్నతాధికారులు, రాజధాని నిర్మాణ పనులు చేస్తున్న గుత్తేదారు సంస్థల ప్రతినిధులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ప్రస్తుతం రాజధానిలో వివిధ దశల్లో రూ. 57,821 కోట్ల విలువైన పనులు సాగుతున్నాయి. 20వేల మంది కార్మికులు, నిపుణులు పనులు చేస్తున్నారు. ఏ నిర్మాణ సంస్థ ఎంతమేర

తరువాయి 2లో..

### ఆ సినిమాలపై కాంగ్రెస్

# దుష్ప్రచారం చేస్తోంది: ప్రధాని మోదీ

**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్‌తో పాటు ఇతర విపక్ష పార్టీలు 'ధురందర్', 'ది కేరళ స్టోరీ', 'ది కశ్మీర్ ఫైల్స్' వంటి సినిమాలతో పాటు పలు అంశాలపై ఉద్దేశపూర్వకంగా అబద్ధపు ప్రచారాలు చేస్తున్నాయని ఆయన బహిరంగంగా ఆరోపించారు. కేరళ ఎన్నికల ప్రచారంలో భాగంగా, ఒక బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి మోదీ మాట్లాడుతూ.. "కాంగ్రెస్, యూడీఎఫ్, ఎల్‌డీఎఫ్ పార్టీలు ప్రతి విషయంలోనూ అబద్ధాలు



చెబుతాయి. అది వారి నైజంగా మారింది. దేశాన్ని తప్పుదోవ పట్టించడమే వారి స్వభావం" అని అన్నారు. సినిమాల విషయంలోనూ ప్రతిపక్షాలు ఇదే తీరును ప్రదర్శిస్తున్నాయని ఆయన విమర్శించారు. "అబద్ధాలు చెప్పడంలో వారు నిపుణులు. 'ది కేరళ స్టోరీ' వచ్చినప్పుడు అదంతా అబద్ధం అన్నారు. 'ది కశ్మీర్ ఫైల్స్' వచ్చినప్పుడు కూడా అదే మాట అన్నారు. ఇప్పుడు 'ధురందర్' సినిమా విషయంలోనూ అబద్ధమని ప్రచారం చేస్తున్నారు" అని ప్రధాని పేర్కొన్నారు. గతంలో సీఏఏ చట్టం తెచ్చినప్పుడు కూడా దేశవ్యాప్తంగా ఎన్నో అబద్ధాలు

తరువాయి 2లో..




# ఆయనకు మనం ఎప్పుడూ అండగా ఉండాలి: మంత్రి నారా లోకేశ్

**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కుశాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామికి మనమందరం అండగా నిలవాలని ఏపీ ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కుమారస్వామి కాపాడారని, ఆయన కేంద్ర మంత్రిగా ఉండటం మన అదృష్టమని లోకేశ్ అన్నారు. కుమారస్వామికి ఎప్పుడూ మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. కర్ణాటకలోని సింధనూరు హోసల్లీ క్యాంపులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీకృష్ణదేవరాయ సైనిక్ స్కూల్‌ను శనివారం లోకేశ్ ప్రారంభించారు. కేంద్ర మంత్రి కుమారస్వామి, కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్‌తో కలిసి ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో లోకేశ్ ప్రసంగించారు. కర్ణాటక సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో గొప్పవని ఆయన కొనియాడారు. దేశం కోసం సైనికులు చేస్తున్న ప్రాణత్యాగాలను ఎప్పటికీ మర్చిపోకూడదని అన్నారు. రాష్ట్రాల

తరువాయి 2లో..

# 28 జిల్లాలతో ఏపీ కొత్త మ్యాప్ ఇదిగో!



**అమరావతి, సిటిజన్ టైమ్స్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిల్లాల సంఖ్య 28కి పెరిగింది. పరిపాలనా సౌలభ్యం కోసం రాష్ట్ర పటంలో మార్పులు చేసిన ప్రభుత్వం, రెండు కొత్త జిల్లాలను ఏర్పాటు చేసింది. ఈ మేరకు 28 జిల్లాలతో కూడిన నూతన మ్యాప్‌ను ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ

తరువాయి 2లో..



# హార్మూజ్ దాటిన గ్రీన్ శాన్వీ

### స్పందించిన ఇరాన్

### 'బాబ్ అల్ మాండెబ్'

### ఇరాన్ నెక్స్ట్ టార్గెట్ కానుందా..?

**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

గల్ఫ్ నుంచి ఎల్పీజీ లోడ్‌తో భారత్‌కు బయల్దేరిన మరో నౌక 'గ్రీన్ శాన్వీ'.. హార్మూజ్ జలసంధిని సురక్షితంగా దాటింది. మరికొన్ని రోజుల్లో ఇక్కడికి చేరుకోనుంది. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ గుజరాత్ మంత్రి హర్ష్ సంఘ్వీ 'ఎక్స్' వేదికగా ఓ పోస్టు పెట్టారు. దీనిపై ముంబయిలోని ఇరాన్ కాన్సులేట్ జనరల్ స్పందించింది. భారత్‌తో స్నేహ సంబంధాలను మరింత బలోపేతం చేసుకునే విషయానికి కట్టుబడి ఉన్నట్లు పేర్కొంది. "ఎల్పీజీ నౌక 'గ్రీన్ శాన్వీ' విజయవంతంగా హార్మూజ్ జలసంధిని దాటింది. భారత దౌత్యానికి ఇది మరో విజయం" అని గుజరాత్ మంత్రి హర్ష్ సంఘ్వీ పోస్టు

తరువాయి 2లో..

# ఇంటా, బయటా ఎదురైన సవాళ్లను విజయవంతంగా ఎదుర్కొన్నాం: జైశంకర్



**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

ఇతర దేశాల నుంచి మాత్రమే కాకుండా, అంతర్గతంగా ఎదురైన సవాళ్లను భారత్ విజయవంతంగా ఎదుర్కొందని విదేశాంగ మంత్రి జైశంకర్ అన్నారు. వివిధ రూపాల్లో

తరువాయి 2లో..



# పాకిస్తాన్ పై దాడికి భారత్ రె'ఢీ'

**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

పశ్చిమాసియా ప్రాంతంలో కొనసాగుతున్న యుద్ధ పరిస్థితులు ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక, రాజకీయ ప్రభావాలను చూపుతున్నాయి. ముఖ్యంగా ఇప్పటికే ఆర్థికంగా బలహీనంగా ఉన్న పాకిస్థాన్ పరిస్థితి మరింత దారుణంగా మారింది. పెట్రోల్ ధరలు, ద్రవ్యోల్బణం, విదేశీ నిల్వల కొరత వంటి సమస్యలు పాకిస్థాన్‌ను తీవ్ర సంక్షోభంలోకి

తరువాయి 2లో..

# యుద్ధం వేళ.. రాహుల్ గాంధీకి సీనియర్ల షాక్‌లు



**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ పరిస్థితులు, దేశంలో ఎల్పీజీ సరఫరాపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మోదీ ప్రభుత్వాన్ని తరచూ విమర్శిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీలో పలువురు సీనియర్ నేతలు సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులు చర్చలకు దారితీస్తున్నాయి. యుద్ధం విషయంలో సొంత పార్టీ నేతలు రాహుల్‌తో విభేదించడం గమనార్హం. దీంతో కాంగ్రెస్ తీరుపై భాజపా వ్యంగ్యాస్త్రాలు గుప్పిస్తోంది. అమెరికా, ఇజ్రాయెల్– ఇరాన్ యుద్ధం గురించి

తరువాయి 2లో..

### అమిత్ షా పర్యటనలో భద్రతా వైఫల్యం...

# బెంగాల్‌లో పోలీసు అధికారుల సస్పెన్షన్



**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పర్యటనలో భద్రతా వైఫల్యం, ఘర్షణ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం నలుగురు పోలీసు అధికారులను సస్పెండ్ చేసింది. రెండు రోజుల

తరువాయి 2లో..

## ఎడిటోరియల్

# అన్నదాత హ్యాపీసేనా..?!

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలలో అత్యంత కీలకమైనది వచ్చే ఎన్నికల్లో కూటమి పార్టీలకు ఓటు బ్యాంకు గా మారే సంక్షేమ పథకం అన్నదాత సుఖీభవ. క్షేత్రస్థాయిలో ఎంత అభివృద్ధి చేసినప్పటికీ దానివల్ల వచ్చే ఓటు బ్యాంకు కంటే కూడా రాష్ట్రంలో రైతులు సంతోషంగా ఉంటే వచ్చే ఓటు బ్యాంకు భిన్నంగా ఉంటుంది. ఈ విషయం గత ఎన్నికల్లోనే స్పష్టమైంది. రాష్ట్రవ్యాప్తంగా వైసిపి తుడిచిపెట్టుకుపోయినప్పటికీ, కేవలం 11 స్థానాలకు మాత్రమే పరిమితం అయినప్పటికీ గ్రామీణ ఓటు బ్యాంకు మాత్రం పదిలంగా కాపాడుకోగలిగింది. దీనికి నాడు అనుసరించిన రైతు విధానాలు, రైతు భరోసా కేంద్రాల వంటి క్షేత్రస్థాయిలో తీసుకున్న సంస్కరణలు ఫలించాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు. ముఖ్యంగా గ్రామీణ ఓటు బ్యాంకు మరింతగా పెరుగుతున్న క్రమంలో రైతును సంతోష పెట్టడం అనేది ప్రభుత్వాలకు ఇప్పుడు కత్తి మీద సాములా మారింది. ఒకవైపు ఎన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా.. ప్రకృతి పరంగా జరుగుతున్న తుఫానులు, వరదలు వంటి కారణంతో రైతులు నష్టపోతున్నారు. వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉంది. ఈ విషయంలో ప్రస్తుత ప్రభుత్వం కొంత ఉదాసీనంగా ఉందన్న విమర్శలు రాష్ట్రవ్యాప్తంగా వినిపిస్తున్నాయి. అదే విధంగా పంటలకు కనీస మద్దతు ధరలు ఇప్పించడంలోనూ ప్రభుత్వం కొంత వెనుకబడిందని సమాచారం. దీనిపై పలు సందర్భాల్లో సమీక్షలు చేశారు. పరిస్థితిని చక్కదిద్దాలని మంత్రుల కమిటీని కూడా వేశారు. మంత్రుల కమిటీ దీనిపై పలు సందర్భాల్లో చర్చలు జరిపింది. కానీ ఆ తర్వాత మళ్లీ ఈ విషయం ఎవరు పట్టించుకోలేదు. ముఖ్యంగా మూడు అంశాలపై రైతులు ఆవేదనతో ఉన్నారన్నది ప్రభుత్వానికి తెలిసింది. పంటలకు మద్దతు ధర లేకపోవడం. పలు జిల్లాల్లో పండిన పంటలు నష్టపోతుండడం. అన్నదాత సుఖీభవ పథకం కొంతమందికి మాత్రమే అమలు అవుతుండడం. దీనిపై సమీక్షలు చేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం కూడా ఉదాసీనంగా వ్యవహరిస్తుండడం. వరదలు, తుఫాన్లు వంటివి వచ్చినప్పుడు పంట నష్టం పై అంచనాలను వేస్తున్నామని హడావిడి చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం రైతులకు తగిన విధంగా న్యాయం జరగడం లేదన్నది ప్రధానంగా వినిపిస్తున్న విమర్శ. వీటిని ప్రత్యర్థులు రెచ్చగొట్టారని, లేకపోతే వైసిపి నాయకులు యాగి చేస్తున్నారనే కోణంలో ప్రభుత్వం కనుక చూస్తే అది వ్యతిరేకతకు దారితీస్తుంది. రైతుల ఆగ్రహానికి కూడా దారి తీసే అవకాశం ఉంటుంది. కాబట్టి క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తే తప్ప గ్రామీణ ఓటు బ్యాంకు పై కూటమి ప్రభుత్వం ప్రభావం ఆశించిన విధంగా కనిపించదు అన్నది ప్రస్తుతం వస్తున్న అంచనా. మరి ప్రభుత్వం ఏం చేస్తుందనేది చూడాలి.

## అమరావతి పనుల్లో వేగం పెంచండి..

# గడువులో రాజీ లేదు

పనులు చేసింది? లక్ష్యాన్ని ఎంతమేర చేరుకున్నారన్న విషయంలో పనుల వారీగా సీఎం సమీక్షించారు. ఎంతమంది కార్మికులు పని చేయాలి? ఎంత మంది చేస్తున్నారు? మెషినరీ ఎంత ఉపయోగిస్తున్నారు? అనే విషయంపై సీఎం చర్చించారు. వారం, నెల టార్గెట్ పెట్టుకొని పనులు పూర్తి చేయాలని సూచించారు. వర్షాకాలం వచ్చేలోగా పూర్తి చేయాల్సిన పనులపై తాము పెట్టుకున్న లక్ష్యాలను అధికారులు సీఎంకు వివరించారు. రాజధాని నిర్మాణాన్ని కేవలం కాంట్రాక్టు వర్క్‌గా చూడొద్దని, ఇప్పుడు పనులు చేస్తున్న వారంతా.. చరిత్రలో భాగస్వాములవుతున్నట్లేనని చెప్పారు. నిర్మాణ సంస్థలుగా ఎన్నో ప్రాజెక్టులు చేసి ఉంటారని, కానీ, రాజధాని నగరాన్ని నిర్మించే అవకాశం అందరికీ దక్కదన్నారు. రాజధానిని అద్భుతంగా వినూత్నంగా నిర్మించేందుకు అపార అవకాశాలు ఉన్నాయని తెలిపారు. రాజధాని ప్రతిష్ఠ పెంచేలా.. ఏమైనా ఆలోచనలు వస్తే.. వాటిని ప్రభుత్వంతో పంచుకోవచ్చని పిలుపునిచ్చారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి.. నిర్మాణం పూర్తి చేసి తీరాల్సిందేనని.. ఈ విషయంలో ఏమాత్రం రాజీ ఉండబోదని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రతి నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**కాంట్రాక్ట్ సంస్థల తీరుపై సీఎం తీవ్ర అంసతృప్తి**

రాజధాని పనుల్లో జాప్యం చేస్తున్న కాంట్రాక్ట్ సంస్థల తీరుపై సీఎం చంద్రబాబు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇటీవల అగ్ని ప్రమాదాల్లో నిర్మాణ సంస్థల తీరును తప్పుబట్టారు. నిర్మాణ సామగ్రికి రక్షణ కల్పించే బాధ్యత కాంట్రాక్టు సంస్థలకు లేదా?అని ప్రశ్నించారు. వారి నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వంపై విమర్శలు వస్తున్నాయని, ఘటన తర్వాత కూడా కాంట్రాక్టు సంస్థలు, అధికారులు సరిగా స్పందించలేదని అన్నారు. ప్రతి అంశాన్నీ వక్రీకరించేలా కొందరు రాజకీయాలు చేస్తున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండాలి కదా! అని అన్నారు. జరగరాని ఘటనలు జరిగితే వెంటనే అలర్ట్ చేయాల్సిన బాధ్యత లేదా? అని ప్రశ్నించారు.

## అమిత్ షా పర్యటనలో భద్రతా వైఫల్యం...

# బెంగాల్‌లో పోలీసు అధికారుల సస్పెన్షన్

క్రితం అమిత్ షా పశ్చిమ బెంగాల్‌లోని భవానీపూర్‌లో పర్యటించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సువేందు అధికారి నామినేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షోలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. దీనితో బీజేపీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. ఇందుకు సంబంధించి నివేదిక ఇవ్వాలని బెంగాల్ ప్రధాన కార్యదర్శిని కోరింది. ఆయన నివేదిక సమర్పించడంతో దాని ఆధారంగా ఈసీ చర్యలు తీసుకుంది. అమిత్ షా పర్యటనలో అనేక భద్రతా వైఫల్యాలు ఉన్నట్లు గుర్తించింది. దీనికి బాధ్యులను చేస్తూ సిద్ధార్థ్ దత్తా అనే డీసీపీ సహా మరో ముగ్గురిని సస్పెండ్ చేస్తూ ఈసీ నిర్ణయం తీసుకున్నది. అధికారులు శాంతిభద్రతలను కాపాడటంలో విఫలమయ్యారని పేర్కొంది. కాగా, భవానీపూర్ నియోజకవర్గం నుంచి ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పోటీ చేస్తున్నారు. ఆమెపై రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సువేందు అధికారి బరిలోకి దిగారు. దీనితో ఈ నియోజకవర్గం కీలకంగా మారింది. ఇక్కడ మమతా బెనర్జీని ఓడించాలని బీజేపీ అన్ని ప్రయత్నాలు చేస్తోంది.

# యుద్ధం వేళ..

# రాహుల్ గాంధీకి సీనియర్ల షాక్‌లు

కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పలు సందర్భాల్లో మాట్లాడుతూ మోదీ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. "విదేశాంగ విధానం విషయంలో ప్రధాని రాజీ పడ్డారు" అంటూ ఆరోపించారు. అయితే, దీనికి భిన్నంగా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ సహా ఆనంద్ శర్మ, కమల్‌నాథ్ వంటి నేతలు తమ అభిప్రాయాలు వ్యక్తపర్చడం చర్చనీయాంశమైంది. "విదేశాంగ విధానం విషయంలో కేంద్రం బాధ్యతాయుతమైన రాజనీతిని ప్రదర్శించింది" అని శశిథరూర్ 'ఎక్స్' ఖాతాలో స్పందించారు. "పశ్చిమాసియా యుద్ధ ప్రభావం దేశంపై పడి అది సంక్షోభంగా మారకముందే భారత్ దౌత్యపరంగా వ్యవహరించిన తీరును అభినందిస్తున్నా. పరిణతి చెందిన ఆలోచనా విధానం, నైపుణ్యాలతో కూడిన పనితీరుని ప్రశంసిస్తున్నా" అంటూ కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీమంత్రి ఆనంద్ శర్మ మోదీ సర్కారును మెచ్చుకున్నారు. "దేశంలో ఎల్పీజీ, పెట్రోల్, డీజిల్ వంటి ఇంధనాల కొరత లేదు. ప్రజల్లో కొరత ఏర్పడిందన్న భయాందోళనల వల్లే సరఫరా ఆలస్యం అవుతోంది" అని మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కమల్ నాథ్ రాసుకొచ్చారు. యుద్ధం విషయంలో కేంద్రం సరైన నిర్ణయాలే తీసుకుంటోందని కాంగ్రెస్ ఎంపీ మనీశ్ తివారీ ఓ ఇంటర్వ్యూలో చెప్పారు.

**భాజపా కౌంటర్లు..:** కాంగ్రెస్ నేతల పోస్టులపై భాజపా స్పందిస్తూ వ్యంగ్యాస్త్రాలు గుప్పించింది. "దేశంలో ఇంధన కొరత లేదని స్వయంగా ప్రతిపక్షంలో ఉన్న సీనియర్ నేతలే అంగీకరించారు. కానీ, కాంగ్రెస్ పార్టీ మాత్రం రాజకీయ ఎత్తుగడల్లో భాగంగా ఇంధన కొరతపై జనాల్లో భయాన్ని పుట్టిస్తోంది. ఇలాంటివి ఆపేయాల్సిన సమయం వచ్చింది" అంటూ కేంద్ర మంత్రి జ్యోతిరాధిత్య సింధియా గట్టిగా బదులిచ్చారు. "రాహుల్ గాంధీ ఓ అవకాశవాది. దేశానికి ఎప్పుడూ వ్యతిరేకంగానే వ్యవహరిస్తారు. అందుకే కాంగ్రెస్ నాయకుల్లో చాలామంది ఆయన్ను వ్యతిరేకిస్తున్నారు" అని భాజపా(దీజీపీ) జాతీయ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారి ఎద్దేవా చేశారు.

## పాకిస్తాన్ పై దాడికి

# భారత్ రె'ఢీ'

నెట్టాయి. ఈ నేపథ్యంలో భారత్ వ్యూహాత్మకంగా తదుపరి అడుగులు వేస్తుందా అనే చర్చలు దేశవ్యాప్తంగా, అంతర్జాతీయ వేదికలపై ఊపందుకున్నాయి. పాకిస్థాన్‌పై ఉగ్రవాదానికి మద్దతు ఇస్తోందనే ఆరోపణలు చాలా కాలంగా ఉన్నాయి. పలుమార్లు భారత్‌లో జరిగిన ఉగ్రదాడులకు పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిక్షణ శిబిరాలే కారణమని భారత ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో గతంలో జరిగిన సర్జికల్ స్ట్రైక్స్, బాలాకోట్ ఎయిర్ స్ట్రైక్‌లను ఉదాహరణగా చూపుతూ మళ్లీ అలాంటి ఆపరేషన్‌కు భారత్ సిద్ధమవుతుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ త్రివిధ దళాధిపతులతో వరుస భేటీలు నిర్వహించడం, భద్రతా పరిస్థితులపై సమీక్షలు జరపడం విశేషంగా మారింది. సరిహద్దు పరిస్థితులు, ఉగ్రవాద కార్యకలాపాలపై చర్చలు జరిగినట్లు సమాచారం. ఇదే సమయంలో పాకిస్థాన్‌కు కఠిన హెచ్చరికలు జారీ చేయడం కూడా ఉద్రిక్తతలకు దారి తీస్తోంది. ఇంకా దేశంలోని సరిహద్దు రాష్ట్రాల్లో మాక్ డ్రిల్స్ నిర్వహించడం.. అత్యవసర పరిస్థితులకు సిద్ధంగా ఉండాలని అధికారుల సూచనలు ఇవ్వడం గమనార్హం. కొన్ని ప్రాంతాల్లో ప్రజలకు ముందస్తుగా మూడు నెలల రేషన్ సరఫరా చేయడం కూడా చర్చనీయాంశంగా మారింది. ఇది యుద్ధ పరిస్థితులు తలెత్తినా ప్రజలు ఇబ్బంది పడకూడదనే చర్యగా భావిస్తున్నప్పటికీ దీనివల్ల ప్రజల్లో అనుమానాలు మరింత పెరిగాయి. అయితే అధికారికంగా భారత్ యుద్ధానికి సిద్ధమవుతోందని ఎలాంటి ప్రకటన లేదు. కానీ భద్రతా దృష్ట్యా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం సహజమేనని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఒకవైపు పాకిస్థాన్‌లోని అంతర్గత సంక్షోభం, మరోవైపు సరిహద్దు భద్రతా పరిస్థితులు కలిసి పరిస్థితిని సున్నితంగా మార్చాయి. మొత్తంగా చూస్తే ప్రస్తుతం పరిస్థితి ఉద్రిక్తంగా ఉన్నప్పటికీ యుద్ధం తప్పనిసరి అన్న సంకేతాలు స్పష్టంగా కనిపించడం లేదు. అయితే భారత్ తన భద్రత విషయంలో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ అవసరమైతే కఠిన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందనే భావన మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది.

## మొదటి పేజీ తరువాయి

## ఆ సినిమాలపై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోంది

ప్రచారం చేశారని, కానీ ఇప్పుడు ఆ చట్టం అమల్లోకి వచ్చినా దేశానికి ఎలాంటి నష్టం జరగలేదని మోదీ గుర్తుచేశారు. "యూసీసీ, ఎఫ్‌సీఆర్ఏ వంటి అంశాల్లోనూ వారు అవే అబద్ధాలను ప్రచారం చేస్తున్నారు. గోవాలో దశాబ్దాలుగా యూసీసీ అమల్లో ఉంది. అబద్ధాలు వ్యాప్తి చేయడమే వారి వ్యాపారం" అని ప్రధాని మోదీ తీవ్రంగా విమర్శించారు. ఆదిత్య ధర్ దర్శకత్వంలో వచ్చిన 'ధురందర్', వివేక్ అగ్నిహోత్రి రూపొందించిన 'ది కశ్మీర్ ఫైల్స్', సుదీప్తో సేన్ డైరెక్ట్ చేసిన 'ది కేరళ స్టోరీ' చిత్రాలు వాటి కథావస్తువుల కారణంగా రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. జాతీయ భద్రత, కశ్మీరీ పండిట్ల వలస, కేరళ యువతుల ఉగ్రవాద రిక్రూట్‌మెంట్ వంటి అంశాలపై ఈ సినిమాలు తెరకెక్కాయి.

## ఆయనకు మనం ఎప్పుడూ అండగా ఉండాలి: మంత్రి నారా లోకేశ్

మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని లోకేశ్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు.

## హర్మ్యూజ్ దాటిన 'గ్రీన్ శాన్వీ'..

చేశారు. దీనిపై ముంబయిలోని ఇరాన్ కాన్సులేట్ జనరల్ స్పందిస్తూ.. "శతాబ్దాల క్రితం మా ప్రాంతం నుంచి వచ్చిన వారికి భారత్, ముఖ్యంగా గుజరాత్.. సాదరంగా స్వాగతం పలికాయి. మా చరిత్రలో ఇవి విశిష్ట స్థానాన్ని కలిగి ఉన్నాయి. ఈ సుదీర్ఘ నాగరిక అనుబంధాన్ని పునాదిగా చేసుకుని.. స్నేహం, సహకార సంబంధాలను మరింత బలోపేతం చేసుకునే విషయానికి కట్టుబడి ఉన్నాం" అని తెలిపింది.

**'బాబ్ అల్ మాండెబ్' ఇరాన్ నెక్ట్స్ టార్గెట్ కానుందా..?**

'గ్రీన్ శాన్వీ' సహా ఇప్పటివరకు భారత్ జెండాతో కూడిన ఎనిమిది ఇంధన నౌకలు హర్మూజ్ జలసంధిని దాటాయి. ఇంకా 15కుపైగా నౌకలు ఆ ప్రాంతంలో చిక్కుకుపోయాయి. ప్రస్తుతానికి భారత జెండా కలిగిన నౌకలను స్వదేశానికి తీసుకురావడానికే ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఓడరేవులు, నౌకా రవాణా, జలమార్గాల శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్ కుమార్ సిన్హా ఇటీవల మీడియాతో మాట్లాడుతూ చెప్పారు.

## 28 జిల్లాలతో ఏపీ కొత్త మ్యాప్ ఇదిగో!

అధికారికంగా విడుదల చేసింది. ఈ మ్యాప్‌లో రాష్ట్ర రాజధానిగా అమరావతిని స్పష్టంగా పేర్కొనడం గమనార్హం. ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతాలను వేరు చేస్తూ మార్కాపురం కేంద్రంగా ఒక జిల్లాను, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలతో పోలవరం కేంద్రంగా మరో జిల్లాను ఏర్పాటు చేశారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, పోలవరం ప్రాజెక్టు ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రజలకు పాలనను మరింత చేరువ చేసేందుకు, అభివృద్ధిని వికేంద్రీకరించే లక్ష్యంతోనే ఈ పునర్విభజన చేపట్టినట్లు ప్రభుత్వం చెబుతోంది. గతంలో 13 జిల్లాలుగా ఉన్న ఏపీ, వైఎస్ జగన్ హయాంలో 26 జిల్లాలుగా మారింది. తాజాగా ఈ సంఖ్య 28కి చేరింది. కొత్త జిల్లాల ఏర్పాటుతో ఆయా ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ సేవలు మరింత వేగంగా అందుబాటులోకి వస్తాయని అధికారులు ఆశిస్తున్నారు. ముఖ్యంగా రాజధాని విషయంలో కొంతకాలంగా నెలకొన్న సందిగ్ధతకు తెరదించుతూ, అధికారిక మ్యాప్‌లో అమరావతిని రాజధానిగా చేర్చడం ఈ ప్రకటనలో కీలక పరిణామం.

## ఇంటా, బయటా ఎదురైన సవాళ్లను విజయవంతంగా ఎదుర్కొన్నాం: జైశంకర్

ప్రపంచవ్యాప్తంగా ఎదురవుతున్న సవాళ్లు భారత్ సామర్థ్యాలను పరీక్షిస్తూనే ఉన్నాయని అన్నారు. ఐఐఎం రాయ్‌పూర్‌లో జరిగిన స్నాతకోత్సవంలో ఆయన మాట్లాడుతూ, భారత్ ఇతర దేశాలతో పాటు అంతర్గతంగా సవాళ్లు ఎదుర్కొంటోందని అభిప్రాయపడ్డారు. ప్రపంచవ్యాప్త ఒడిదుడుకుల నుంచి భారత్ దృఢంగా బయటపడిందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా వస్తోన్న మార్పులను అంగీకరించడంలో కొన్ని దేశాలు ఇబ్బందిపడుతున్నాయని అన్నారు. ఈ పరిణామాలతో ఆ దేశాల్లో వస్తోన్న మార్పులతో ప్రపంచక్రమం మారుతోందని అన్నారు. సరికొత్త సాంకేతికతలు, సవాళ్లు ఈ పోటీ వాతావరణంలో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవడాన్ని ప్రోత్సహించాయని అన్నారు. ఎన్నో దేశాల్లో ఆశావాదం కొరవడిందని, కానీ మన దేశంలో మాత్రం అందుకు భిన్నంగా ఉందని అన్నారు. గత పది సంవత్సరాలుగా ఆశావాద వాతావరణమే కనిపించిందని, రానున్న పదేళ్లు కూడా అలాగే ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రపంచంలో అతిపెద్ద ఐదు ఆర్థిక వ్యవస్థల్లో భారత్ కూడా ఒకటి అని గుర్తు చేశారు. ఇటీవల మన సామర్థ్యాలను పరీక్షించిన ఎన్నో షాక్‌ల నుంచి మనం విజయవంతంగా బయటపడ్డామని అన్నారు.

# అనకాపల్లిలో అదనపు ఎస్పీ దేవ ప్రసాద్‌కు ఘన వీడ్కోలు - ఎస్పీ తుహిన్ సిన్హా ప్రశంసలు

**అనకాపల్లి, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ :04**

అనకాపల్లి జిల్లా అదనపు ఎస్పీగా విశేష సేవలు అందించి, ఎస్పీగా పదోన్నతిపై సీఐడీకి బదిలీ అయిన ఎం. దేవ ప్రసాద్‌కు జిల్లా పోలీసు యంత్రాంగం ఘనంగా వీడ్కోలు పలికింది. ఎస్పీ తుహిన్ సిన్హా ఆధ్వర్యంలో అనకాపల్లిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొని ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, దేవ ప్రసాద్ 37 ఏళ్ల సుదీర్ఘ సేవలో సంపాదించిన అనుభవంతో జిల్లా పోలీసు శాఖకు బలంగా నిలిచారని పేర్కొన్నారు. వయస్సుతో సంబంధం లేకుండా కొత్త విషయాలు నేర్చుకోవాలనే తపన ఆయనలో ఎప్పుడూ కనిపించేదని, ఇది యువ అధికారులకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ముఖ్యంగా ఎన్‌డీపీఎస్ కేసుల దర్యాప్తులో చూపిన చొరవ, ఆధునిక సాంకేతికతను వినియోగించడంలో చూపిన ఆసక్తి అభినందనీయం అని తెలిపారు. క్లిష్ట పరిస్థితుల్లో ప్రశాంతంగా వ్యవహరిస్తూ సరైన నిర్ణయాలు తీసుకోవడం, క్షేత్రస్థాయి అధికారులను సమన్వయం చేయడంలో ఆయన అనుభవం జిల్లాకు ధైర్యాన్ని ఇచ్చిందని చెప్పారు. ముఖ్యంగా వీఐపీ పర్యటనల సమయంలో భద్రతా ఏర్పాట్లలో ఆయన ప్రణాళికలు అత్యుత్తమంగా



ఉండేవని కొనియాడారు. దేవ ప్రసాద్ మాట్లాడుతూ, అనకాపల్లి జిల్లాలో ఎస్పీ నాయకత్వంలో పనిచేయడం తనకు సంతోషం, సంతృప్తిని ఇచ్చిందని తెలిపారు. ఎస్ఐ స్థాయి నుంచి ఎస్పీ స్థాయి వరకు తన కెరీర్‌లో ఎదుర్కొన్న అనుభవాలను గుర్తుచేసుకున్నారు. జిల్లాలో శాంతిభద్రతల నిర్వహణలో, డీపీఓ కార్యాలయ పనుల్లో సహకరించిన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా పోలీసు శాఖ



ఎస్పీ నేతృత్వంలో మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్. మోహన రావు, డీఎస్పీలు ఇ. శ్రీనివాసులు, బి. మోహనరావు, పి. శ్రీనివాసరావు, ఏవో సి. హెచ్. తిలక్ బాబు, ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, బాల సూర్యారావు, లక్ష్మి, ఇతర సీఐలు, ఎస్ఐలు, డీపీఓ సిబ్బంది పాల్గొన్నారు.

## విశాఖలో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ ట్రస్ట్ ఆవిర్భావం

### బ్రాహ్మణుల సంక్షేమ అభివృద్ధి సామాజిక భద్రత లక్ష్యం

### ట్రస్ట్ చైర్మన్ వడ్డాది ఉదయకుమార్ ప్రకటన



**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, ఏప్రిల్ 4**

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో బ్రాహ్మణుల ఎదుర్కొన్న సమస్యలు వాటి పరిష్కారం, ప్రభుత్వ పథకాలు అందజే యడంలో సహకరించడం, దేవాలయాల్లో అర్చక, పురోహితులు సమస్య ఎదుర్కొంటున్న వారికి మోరల్ సపోర్ట్ ఇవ్వడం, ట్రస్టు సభ్యులకు సామాజిక భద్రత కల్పించడం, బ్రాహ్మణుల సంఘటితం కోసం ప్రత్యేక ప్రణాళిక రూపకల్పనతో విశాఖలో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ ట్రస్ట్ ఆవిర్భావం జరిగిందని ట్రస్ట్ చైర్మన్ వడ్డాది ఉదయకుమార్ శనివారం మీడియాకు తెలియజేశారు.ట్రస్ట్ లోగో ఆవిష్కరణ, ట్రస్ట్ విధివిధానాలు త్వరలోనే బ్రాహ్మణ సామాజిక వర్గానికి ప్రకటించబడును.బ్రాహ్మణ సంక్షేమం,అభివృద్ధి, సామాజిక భద్రత ట్రస్ట్ లక్ష్యంగా పేర్కొన్నారు. బ్రాహ్మణ సమాజానికి చెందిన ప్రతి ఒక్కరు ట్రస్టులో సభ్యులుగాచేరాలని ఉదయకుమార్ విజ్ఞప్తి చేశారు.పూర్తి వివరాలకు సంప్రదించండి.వడ్డాది ఉదయకుమార్, ట్రస్ట్ చైర్మన్,సుజాతనగర్, విశాఖపట్నం, 8008129309.

## తిరుమల పవిత్రతకు భంగం కలగనీయొద్దు

### – బి.ఆర్. నాయుడును తొలగించాలని వైసీపీ డిమాండ్





**విశాఖపట్నం సిటీ, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ :04**

ఈరోజు విశాఖ కూడలి లో వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తిరుమల పవిత్రతను కాపాడే దిశగా బి.ఆర్. నాయుడును తక్షణమే ఛైర్మన్ పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త మొల్లి అప్పారావు ఆధ్వర్యంలో, విశాఖ తూర్పు నియోజకవర్గ కార్యాలయం సమీపంలోని శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు, మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, వార్డు పరిశీలకులు, జిల్లా కమిటీ సభ్యులు, అలాగే రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, వార్డు స్థాయి అనుబంధ విభాగాల ప్రతినిధులు మరియు సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా పాల్గొన్న వారిలో విశాఖపట్నం మహిళా విభాగం అధ్యక్షురాలు మరియు తూర్పు నియోజకవర్గ పరిశీలకురాలు పేడాడ రమణికుమారి తదితరులు పాల్గొన్నారు.

## రోలుగుంట మండల నూతన తహశీల్దార్‌గా వేముల శివ



**రోలుగుంట,సిటిజన్ టైమ్స్,ఏప్రియల్ :04**

రోలుగుంట మండల నూతన తహశీల్దార్‌గా వేముల శివ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన నాగమ్మ కలెక్టరేట్‌కు బదిలీ కావడంతో, ప్రస్తుతం డిప్యూటీ తహశీల్దార్‌గా ఉన్న శివకు ఈ అదనపు బాధ్యతలు (ఎఫ్ఎసి) అప్పగించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. మండలంలో పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను, పట్టాదార్ పాస్ పుస్తకాల మంజూరును వేగవంతం చేస్తానని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.

## మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు వేల కోట్ల రాయితీలు ఎవరి ప్రయోజనాల కోసం?

### ప్రభుత్వం సమాధానం చెప్పాలి –ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ డిమాండ్

### విశాఖ ఉక్కు రక్షణకు 1828వ రోజు దీక్ష కొనసాగింపు




**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ :04**

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరం నేటితో 1828వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ మాట్లాడుతూ, ప్రజా పోరాటాలతో సాధించుకున్న ప్రభుత్వ రంగ విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సజీవ సమాధి చేయాలని ప్రయత్నించడం తీవ్రంగా ఖండించారు. ఒకవైపు ప్లాంట్‌ను నిర్లక్ష్యం చేస్తూ, మరోవైపు అనకాపల్లి జిల్లాలో నిర్మిస్తున్న మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు రూ.25 వేల కోట్ల రాయితీలు, పన్ను మినహాయింపులు, విద్యుత్––నీటి సదుపాయాలు కల్పించడం వెనుక కార్పొరేట్ ప్రయోజనాలే ఉన్నాయని విమర్శించారు. విశాఖ ఉక్కుపై లేని ప్రేమ మిట్టల్‌పై ఎందుకు అని ఆయన ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 2021 జనవరి 21న కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్‌ను "స్ట్రాటజిక్ సేల్" పేరుతో 100% ప్రైవేటుపరం చేస్తామని ప్రకటించినప్పటి నుండి నిరంతర పోరాటం కొనసాగుతోందని తెలిపారు. 2021 ఏప్రిల్ 2న ప్రారంభమైన రిలే నిరాహార దీక్ష ఐదేళ్లుగా ఎలాంటి విఘ్నాలు ఎదురైనా కొనసాగుతుండటం కార్మిక ఐక్యతకు నిదర్శనమన్నారు. ప్రజా, కార్మిక పోరాటాల వల్లే ఇప్పటివరకు ఒక్క శాతం వాటాను కూడా విక్రయించలేకపోయారని, ఇది ప్రజా విజయమని పేర్కొన్నారు. 32 మంది ప్రాణత్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నాన్ని ఖండించారు. ఉద్యోగాల కోతలు, జీతాల కోతలు, ఉత్పత్తి ఆధారిత వేతన విధానం, కార్మిక సంఘాలపై ఒత్తిడి కొనసాగుతుండటం ఆందోళనకరమన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణ కోసం ఎలాంటి పోరాటాలకైనా కార్మికులు, ప్రజలు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. వెంటనే ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు రక్షణ కోసం పలు కీలక డిమాండ్లను ఈ సందర్భంగా నాయకులు ముందుకు తెచ్చారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలనీ, అది సాధ్యం కాకపోతే సేల్‌లో విలీనం చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్లాంట్ అభివృద్ధి కోసం రూ.10,000 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని కోరారు. అక్రమంగా తొలగించిన 6,000 మంది కాంట్రాక్ట్ కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, నిర్వాసితులకు తక్షణం ఉద్యోగాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా, స్టీల్ ప్లాంట్‌లో ఉన్న ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, కార్మికులకు బకాయి ఉన్న జీతాలను ఆలస్యం లేకుండా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగుల కుటుంబాలకు అందుతున్న వైద్య సదుపాయాలను యథాతథంగా కొనసాగించాలని కూడా స్పష్టం చేశారు.కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విశాఖ ఉక్కును బలహీనపరచి కార్పొరేట్ సంస్థలకు లాభం చేకూర్చే విధంగా వ్యవహరిస్తోందని తీవ్రంగా ఆరోపించారు. రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం కూడా ఈ అంశంపై స్పందించకపోవడం ప్రజలను, ముఖ్యంగా స్టీల్ ప్లాంట్ కార్మిక కుటుంబాలను మోసం చేయడమేనని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడమే కేంద్ర ప్రభుత్వ అసలు లక్ష్యమని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు కోటా సత్తిబాబు, కె. సత్యనారాయణ, కె. ఆనంద్, ఎల్. వెంకటేష్, లీలా ప్రసాద్, కిలారి శివ అర్జున్, పి. శంకర్, కె. సూర్యనారాయణ, శివ కుమార్, డి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భారతరాజ్యాంగంలో ఆర్టికల్ 15




భారతదేశంలో, ఆర్టికల్ 15 పౌరు లను జాతి వివక్ష, అంటరానితనం, మరియు మతం, లింగం ఆధారిత వివిధ రకాల వివక్షల నుండి రక్షిస్తుంది. భారతదేశంలో, కుల వివక్ష అనేది అత్యంత ప్రబలంగా ఉన్న వివక్ష రకం. వివక్ష మరియు అంటరానితనం అనేవి కుల విభజన ఫలితమే. భారతదేశంలో అంటరానితనం ఇప్పుడు ఒక నేరం; అయినప్పటికీ, కొన్ని ప్రాంతాలలో చట్టపరమైన అవగాహన లేకపోవడం మరియు కుల విశ్వాసాల కారణంగా, ప్రజలు ఇప్పటికీ అంటరానితనాన్ని ఎదుర్కొంటున్నారు. ఉన్నత కులాలలో జన్మించిన వారి కంటే నిమ్న కులాలలో జన్మించిన వారిని తక్కువగా పరిగణిస్తారనే భావన ఉంది, మరియు ఇది వారి పట్ల వివక్షకు దారితీస్తుంది. ఇటువంటి వివక్షను ఆర్టికల్ 15లో నేరంగా పేర్కొన్నారు మరియు ఈ నేరానికి పాల్పడినట్లు రుజువైన వారికి శిక్ష విధిస్తారు. భారతదేశ పౌరులలో సామాజికంగా మరియు ఆర్థికంగా వెనుకబడిన వర్గాల ఆర్థిక పురోగతిని సులభతరం చేయడానికి, భారత రాజ్యాంగం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు మరియు ఇతర వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లను అందిస్తుంది.

**ఆర్టికల్ 15 (1) మరియు (2)**

ఆర్టికల్ 15 (1) మరియు (2) జాతి, మతం, కులం, లింగం, పుట్టిన ప్రదేశం మొదలైన ఒకటి లేదా అనేక అంశాల ఆధారంగా ఏ పౌరుడి పట్ల అయినా దేశం వివక్షత చూపడాన్ని నిషేధిస్తుంది. ఆర్టికల్ 15 యొక్క ప్రాముఖ్యత ఏమిటంటే, దుకాణాలు, రెస్టారెంట్లు, హోటళ్లు, ప్రజా వినోద ప్రదేశాలు మరియు ఇతర ప్రజా సౌకర్యాలను పొందేందుకు ఏ పౌరుడిపైనా పై కారణాల ఆధారంగా ఆంక్షలు విధించరాదని కూడా ఈ ఆర్టికల్ చెబుతుంది. పూర్తిగా లేదా పాక్షికంగా ప్రభుత్వ నిధులతో సృష్టించబడి, నిర్వహించబడుతున్న లేదా సాధారణ ప్రజల ఉపయోగం కోసం అంకితం చేయబడిన బావులు, చెరువులు, స్నానఘట్టాలు, రోడ్లు, ప్రజా విహార స్థలాల వినియోగాన్ని భారతదేశంలోని ఏ వ్యక్తికీ నిరాకరించకుండా చూడ టమే ఆర్టికల్ 15 యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

**ఆర్టికల్ 15 (3)**

ఆర్టికల్ 15 (3) తో ప్రారంభించి, భారత రాజ్యాంగం రక్షణాత్మక వివక్షను పరిష్కరించడానికి ప్రయత్నిస్తుంది. ఉదాహరణకు, ఆర్టికల్ 15 యొక్క ప్రాముఖ్యత ఏమిటంటే, ఈ నిబంధన స్థానిక సంస్థలలో మహిళలకు రాష్ట్ర రిజర్వ్ సీట్లను ఏర్పాటు చేయడానికి వీలు కల్పిస్తుంది.

**ఆర్టికల్ 15 (4)**

ఆర్టికల్ 15 యొక్క ప్రాముఖ్యత ఏమిటంటే, ఈ ఆర్టికల్ ద్వారా రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ వంటి సామాజికంగా మరియు విద్యాపరంగా వెనుకబడిన వర్గాల వారి ప్రయోజనాలను, సంక్షేమాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేయగలదు.

**ఆర్టికల్ 15 (5)**

ప్రభుత్వ సహాయం పొందే లేదా ప్రైవేటుగా నడిచే విద్యా సంస్థలలో ప్రవేశాల విషయంలో రిజర్వేషన్లు కల్పించే అధికారాన్ని ఈ ఆర్టికల్ దేశానికి కల్పిస్తుంది. మైనారిటీ వర్గాల వారు నడిపే సంస్థలకు మాత్రమే ఈ నిబంధన నుండి మినహాయింపు ఉంది.

**ఆర్టికల్ 15 ఉల్లంఘన చర్యలు**

ఆర్టికల్ 15 ఉల్లంఘన జరిగితే బాధితులు నేరుగా ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ యాక్ట్ 1955 ప్రకారం సుప్రీంకోర్టు లేదా హైకోర్టును నేరుగా ఆశ్రయించవచ్చు. నేరం రుజువైతే ప్రత్యేక చట్టాల ద్వారా జైలు,శిక్ష జరిమానా కోర్ట్ విదిస్తుంది.

**జె. కనక దుర్గ లక్ష్మి**
**ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ (IHR)**
**ఉత్తరాంధ్ర ఇంచార్జి.**

## అగ్ని ప్రమాదం బాధితులకు ఆర్థిక సాయం...16 మందికి 10 వేల చొప్పున చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ





**పూర్ణమార్కెట్, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ :04**

గత కొన్ని నెలల క్రితం పూర్ణా మార్కెట్లో 16 షాపులు అగ్ని ప్రమాదానికి గురైన నేపద్యంలో ఈరోజు దక్షిణ నియోజకవర్గం సభ్యులు శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ గారు, టిడిపి సౌత్ ఇన్చార్జ్ సీతంరాజు సుధాకర్ చేతులమీదుగా 16 షాపుల యజమానులకు పదివేల రూపాయలు చొప్పున చెక్కులను అందజేశారు . గతం లో ఈ ప్రమాదం జరిగిన వెంటనే ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ వెంటనే సంఘటన స్థలాన్ని సందర్శించి వారికి ధైర్యాన్ని కల్పించడంతో పాటు తమవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. పూర్ణా మార్కెట్ అభివృద్ధి తో పాటు ,నిరంతరం సీసీ కెమెరా ద్వారా పర్యవేక్షణ జరుగుతుందని గుర్తు చేశారు. వ్యాపారస్తులకు , చిరు వ్యాపారస్తులకు తాను అండగా ఎల్లప్పుడూ ఉంటానని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అదేవిధంగా మార్కెట్లో స్థానిక దుకాణదారులను తో స్వయంగా మాట్లాడి వారి సమస్యలపై ఆరా తీశారు. మార్కెట్ పరిసర ప్రాంతాల్లో పర్యటన చేపట్టి స్థానిక లా అండ్ ఆర్డర్,ట్రాఫిక్ సి ఐ లతో మాట్లాడారు. చిరు వ్యాపారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్వో పాత్రుడు, స్థానిక టిడిపి ,జనసేన, బిజెపి నాయకులు యూనియన్ నేతలు పాల్గొన్నారు.

## పరిపాలన అద్భుతం

**ఎన్టీఆర్ జిల్లా:( సిటిజన్ టైమ్స్ ): ఏప్రియల్ :04:**



ఎన్టీఆర్ జిల్లా, ఏ కొండూరు మండలంలోని కుమ్మరి కుంట్ల గ్రామపంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ , డ్రైనేజీలు ఉన్నాయి, కానీ ఇంకా కొన్ని డ్రైనేజీలు కావాలని తెలిపారు. సిసి రోడ్లు, వీధి దీపాలు పెన్షన్ల, ఇంటి పన్నుల గురించి వివరణ ఇచ్చారు. గ్రామీణ పంచాయతీరాజ్ శాఖ అద్భుతంగా పనిచేస్తుందని తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. గ్రామాలలోనే కాకుండా రాష్ట్రంలో ఒకవైపు అభివృద్ధి మరోవైపు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాయని అనడం జరిగింది. గ్రామీణ పంచాయతీరాజ్ శాఖ నుంచి వచ్చిన నిధుల గురించి వాటిని వేటికి ఉపయోగించారు పేర్కొన్నారు. ప్రజలందరూ కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారని అనడం జరిగింది.

# అమరావతి హక్కు కోసం గాజువాకలో టిడిపి శక్తి ప్రదర్శన - భారీ బైక్ ర్యాలీ





**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్ ఏప్రియల్ 04**

రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్ ఉభయ సభలు ఆమోదం తెలిపిన నేపథ్యంలో గాజువాక జంక్షన్‌లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించబడింది. కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువత భారీ సంఖ్యలో పాల్గొని "జై అమరావతి" నినాదాలతో ప్రాంతాన్ని మార్మోగించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ అమరావతికి చట్టబద్ధత లభించడం ఐదుకోట్ల ఆంధ్రుల ఆత్మ గౌరవానికి దక్కిన చారిత్రాత్మక గౌరవమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అచంచల సంకల్పం, దూరదృష్టి నాయకత్వంతోనే అమరావతి శాశ్వత రాజధానిగా స్థిరపడిందన్నారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ వెనుకడుగు వేయకుండా ప్రజల ఆకాంక్షలను గౌరవించిన నాయకుడు చంద్రబాబు మాత్రమే అని కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోదీ తీసుకున్న నిర్ణయం, కేంద్ర ప్రభుత్వం చూపిన సహకారం వల్లే అమరావతికి చట్టబద్ధత లభించిందని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మద్దతు కూడా ఈ ప్రక్రియలో కీలకంగా నిలిచిందని తెలిపారు. కూటమి ఐక్యతతో సాధించిన చారిత్రాత్మక విజయమిదని పల్లా పేర్కొన్నారు. గత వైసీపీ పాలనపై తీవ్రంగా విమర్శిస్తూ, మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని గందరగోళంలోకి నెట్టిన జగన్ రెడ్డి ఇప్పటికీ మారలేదని పల్లా మండిపడ్డారు. "మావిగన్" అంటూ మళ్లీ కొత్త డ్రామాలకు తెరలేపుతూ ప్రజలను ఏమార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అభివృద్ధి పేరుతో మోసపూరిత రాజకీయాలు ఇక ప్రజలు నమ్మరని స్పష్టం చేశారు. అమరావతి కేవలం రాజధాని మాత్రమే కాకుండా, తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందని పల్లా పేర్కొన్నారు. రైతుల త్యాగాలు, ప్రజల దీర్ఘకాలిక పోరాటం ఫలితంగా ఈ రోజు సాధ్యమైందని తెలిపారు. ఇప్పుడు అమరావతి దేశంలోనే అగ్రగామి రాజధానిగా, ప్రపంచ స్థాయి నగరంగా అభివృద్ధి చెందబోతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ భారీ బైక్ ర్యాలీ ద్వారా గాజువాక ప్రజలు అమరావతిపై తమ నమ్మకాన్ని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంపై ఉన్న విశ్వాసాన్ని ఘనంగా వ్యక్తం చేశారని పల్లా శ్రీనివాసరావు తెలిపారు.

## వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నప్రసాదం పంపిణీ





**గాజువాక, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ :04**

గాజువాక జీవీఎంసీ 65వ వార్డు భానోజీ తోట వాంబే కాలనీలో గరుడాద్రి కొండపై ఉన్న వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వారంవారీ అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో, చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో భక్తుల సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ఏప్రిల్ 5 నుంచి 45 రోజుల పాటు 6 నుంచి 18 ఏళ్ల పిల్లలకు ఉచితంగా ఆధ్యాత్మిక శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. విష్ణు సహస్రనామం, భగవద్గీత, రామాయణం, సంస్కార విలువలు వంటి అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. పిల్లలకు అల్పాహారం కూడా ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో విజయ నాయక్, పెంటకోట రాజు, రుకుమంద్ర రావు, గౌరుసు రామలక్ష్మి, తిప్పల స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## మహిళ భద్రతకు శ్రీకాకుళం పోలీసుల కట్టుదిట్టమైన చర్యలు

- 'నారీ శక్తి' కార్యక్రమంతో విస్తృత అవగాహన





**శ్రీకాకుళం, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్: 04**

జిల్లాలో మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ శ్రీకాకుళం జిల్లా పోలీసులు పలు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి, ఐపిఎస్ ఆదేశాల మేరకు 'నారీ శక్తి' కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిధిలోని గ్రామాలు, పట్టణాల్లో మహిళలు, పాఠశాలలు మరియు కళాశాలల విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మహిళల భద్రతపై జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే 'శక్తి యాప్' ప్రాముఖ్యత, వినియోగ విధానం, దాని ప్రయోజనాల గురించి వివరంగా తెలియజేస్తున్నారు. అదేవిధంగా, సామాజిక మాధ్యమాల ద్వారా మహిళలపై జరుగుతున్న వేధింపులు, సైబర్ మోసాలపై ఎలా అప్రమత్తంగా ఉండాలో పోలీసు అధికారులు సూచనలు అందిస్తున్నారు. బాల్య వివాహాల నియంత్రణకు సంబంధించి చట్టాలు, వాటి ప్రభావాలు, నివారణ చర్యలపై కూడా అవగాహన కల్పిస్తున్నారు. మహిళలు ఎటువంటి సమస్యలు ఎదురైనా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని, అందుబాటులో ఉన్న సాంకేతిక వనరులను వినియోగించుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు. ఈ కార్యక్రమాల ద్వారా మహిళల్లో భద్రతపై నమ్మకం పెంపొందించడంతో పాటు సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడమే లక్ష్యంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.

## అధికారులు నిలదీసిన ఎమ్మెల్యే

### నిధులు మంజూరు చేయించినా..

### రోడ్డు నిర్మాణాలు పూర్తి చేయరేమీ

**ఏలూరు:( సిటిజన్ టైమ్స్ ): ఏప్రియల్ :04**

శనివారం ఏలూరులో జరిగిన డి ఆర్ సి సమావేశంలో అధికారులను నిలదీసిన చింతలపూడి ఎమ్మెల్యే సొంగ.రోషన్ కుమార్.అధ్వాన్నంగా ఉన్న ఆర్ అండ్ బి. రోడ్లు మరమ్మతులు చేయడానికి ప్రభుత్వం నుండి నిధులు కేటాయించి, టెండర్ ప్రక్రియ పూర్తి అయినప్పటికీ కాంట్రాక్టర్ పనులు ప్రారంభించకపోవడం విచారకరమన్నారు. సత్వరచర్యలు చేపట్టి రోడ్డు నిర్మాణం పనులు చేపట్టేలా చేయాలని శాసనసభ్యులు రోషన్ కుమార్ కోరారు. చింతలపూడినియోజకవర్గంలో ప్రజా రవాణా వ్యవస్థను మెరుగుపరచాలని ఎమ్మెల్యే రేషన్ కుమార్ అధికారులను కోరారు. చింతలపూడి నుండి రాత్రి సమయంలో ఇతర ప్రాంతాలు వెళ్లడానికి గాని ఇతర ప్రాంతాల నుండి చింతలపూడి వెళ్లడానికి కానీ బస్సు సౌకర్యం లేదని తక్షణం రాత్రి సమయంలో సర్వీసులు నడపాలని ఆర్టీసీ అధికారులను కోరారు.



# అక్కిరెడ్డిపాలెంలో వెలుగులు నింపుతున్న ప్రజాహిత నేత సాలాపు వెంకట సూరి అప్పారావు





**అనకాపల్లి, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్:04**

అనకాపల్లి జిల్లా, అనకాపల్లి మండలం అక్కిరెడ్డిపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని తారకరామా కాలనీలో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. కాలనీలో చాలా కాలంగా వీధి లైట్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమస్యను గుర్తించిన స్థానిక కూటమి నాయకులు, స్వర్ణాంధ్ర పి4 మార్గదర్శి సాలాపు వెంకట సూరి అప్పారావు ముందడుగు వేశారు. అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ సహకారంతో వీధిలైట్లు లేని ప్రాంతాల్లో కొత్తగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి, వీధి దీపాలను అమర్చే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ చర్యతో కాలనీవాసులకు రాత్రివేళ భద్రత, సౌకర్యం పెరిగి, వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సమస్యలను దగ్గరగా గుర్తించి వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్న సాలాపు వెంకట సూరి అప్పారావును కాలనీవాసులు ప్రత్యేకంగా కొనియాడుతున్నారు. "ప్రజల కోసం ఎప్పుడూ ముందుండే నాయకులు ఇలాగే ఉంటే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయి" అని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. సమాజం పట్ల నిబద్ధతతో పనిచేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారంలో అంకితభావంతో ముందుకు సాగుతున్న ఇటువంటి నాయకులు ఉండడం ప్రాంత అభివృద్ధికి శుభపరిణామమని స్థానికులు అభినందిస్తున్నారు.

# 200 మంది మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే వంశీ కృష్ణ



**విశాఖ సిటీ, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ :04**

దక్షిణ నియోజకవర్గంలోని వివిధ వార్డులకు చెందిన 200 మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్. వైజాగ్ సీ పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా అందజేసిన ఈ మిషన్లను మహిళలకు స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీ కృష్ణ మాట్లాడుతూ, మహిళలు స్వయం ఉపాధి సాధించినప్పుడు కుటుంబ ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని తెలిపారు. మహిళల అభివృద్ధి సమాజ అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి కూటమి ప్రభుత్వంలో ఏదో ఒక రూపంలో లబ్ధి చేకూరేలా కృషి చేస్తున్నామని చెప్పారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తున్నామని, భవిష్యత్తులో కూడా ఇలాంటి పథకాలు చేపడతామని తెలిపారు. కార్యక్రమానికి సహకరించిన వైజాగ్ సీ పోర్ట్ ప్రతినిధులు రాంబాబు, గణేష్‌లను శాలువా, బొకేలు అందించి సన్మానించారు. కార్యక్రమంలో మహిళలు, కూటమి నేతలు పాల్గొన్నారు.




## డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం...



**శేరిలింగంపల్లి,మాదాపూర్, సిటిజన్ టైమ్స్, ఏప్రిల్ 04**

మాదాపూర్ డివిజన్ పరిధిలోని గుట్టల బేగంపేటలో శనివారం వాటర్ వర్క్స్ అధికారులు, స్థానికులతో సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బస్తీలు, కాలనీల్లో పర్యటించి డ్రైనేజీ సమస్యలు ఉన్న ప్రాంతాలను స్వయంగా పరిశీలించి, ఉన్న ఇబ్బందులను తెలుసుకుని వాటిని శాశ్వతంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వర్షాకాలం దృష్ట్యా మురుగునీరు నిలిచిపోకుండా కాల్వల పూడికతీత పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పనుల నాణ్యతలో రాజీ పడకుండా యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలని కోరారు. అధికారుల సమన్వయంతో బస్తీల్లో మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జీఎం హరి శంకర్, డీజీఎం నరేందర్, నాయుడు, షాలీం, సూపర్వైజర్లు, బస్తీ వాసులు హరి, ఈశ్వర్, రాజు ముదిరాజ్, శ్రీను, యాదయ్య, కృష్ణ, అశోక్, నాగేష్, లక్ష్మణ్, సూర్య కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

## బి కొత్తకోటలో మూడు రోడ్ల కూడలికి వాజపేయి పేరు ప్రతిపాదన.



**రిపోర్టర్ పిటిఎం ఏప్రిల్ 4 సిటిజన్ టైమ్స్.**

అన్నమయ్య జిల్లా బి కొత్తకోట పట్టణంలో గల పి టి ఎం రోడ్ బైపాస్ లో గల మూడు రోడ్ల కలయికకు దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పాయ్ జ్ఞాపకార్థం ఆ కూడలికి వాజపాయ్ త్రిముఖ కూడలి గా ప్రతిపాదన చేయాలని బీ కొత్తకోట నగర్ కమిషనర్ కు బిజెపి పట్టణ అధ్యక్షుడు మేడ ముకుంద బాబు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగామేడ ముకుంద బాబు మాట్లాడుతూ వాజపాయ్ దేశానికి చేసిన సేవకు జ్ఞాపకార్థంగా భావితరాలకు గుర్తుండే విధంగా వారి పేరును ప్రతిపాదన చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు గోరంట్ల రమేష్ ,జనరల్ సెక్రటరీ మురళి, ట్రెజరర్ సకల రాము, మగ్గాల నాగరాజు, షౌకత్,శెట్టిపల్లి రెడ్డప్ప,ఆవుల ప్రకాష్, రెడ్డప్ప,తదితరులు పాల్గొన్నారు.

# 55 లక్షలతో విలేజి హెల్త్ క్లినిక్ సెంటర్ కు భూమి పూజ... ఎమ్మెల్యే దేవ






**సఖినేటిపల్లి సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ 4**

డా బి ఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం అంతర్వేదికర గ్రామ పంచాయతీ దగ్గర రూ 55 లక్షలతో విలేజి హెల్త్ క్లినిక్ సెంటర్ నిర్మాణానికి శాసన సభ్యులు దేవ వరప్రసాద్ భూమి పూజ నిర్వహించారు. సర్పంచ్ పి కిషోర్ ఆధ్వర్యంలో క్లినిక్కు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మార్క్ పెడ్ డైరక్టర్ జి నరసింహరావు, జి ఫణి కుమార్, జనసేన గ్రామశాఖ అధ్యక్షులు ఎన్డీఏ కూటమి నాయకులు, సెక్రటరీ, తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో ఆర్టీసీ మెరుగైన సేవలు అందించాలి

**- కాంగ్రెస్ నేతల డిమాండ్**



పార్వతీపురం, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ :04

వేసవి కాలంలో ఆర్టీసీ బస్సుల్లో మెరుగైన సేవలు అందించడంతో పాటు రోడ్డు ప్రమాదాలు నివారించే చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. ఈ మేరకు శనివారం జిల్లా రవాణా అధికారిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ జిల్లా అధ్యక్షుడు వంగల దాలినాయుడు, లీగల్ సెల్ కోఆర్డినేటర్ కోళ్ల కిరణ్ కుమార్, నాయకుడు గంట మోహన్ రావు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ పాత బస్సులను తొలగించి కొత్త బస్సులు ప్రవేశపెట్టాలని, బత్తిలి, భామిని తదితర ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఉచిత ప్రయాణం తర్వాత రద్దీ పెరిగిన నేపథ్యంలో అదనపు బస్సులు, సిబ్బంది ఏర్పాటు చేయాలని, బస్సుల నిర్వహణ, టైర్ల మార్పిడి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లా నలుమూలల నుంచి కేంద్రానికి సరిపడా బస్సులు నడపాలని వారు విజ్ఞప్తి చేశారు.

## కాకినాడ కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలసిన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి

**కాకినాడ సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 4**

జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి శనివారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర ఎం.ఎన్. హరేంధిరప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.





# జిల్లా జాయింట్ కలెక్టర్ గా ఆమె సేవలు ప్రశంసనీయం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ మహేష్ కుమార్

## పదోన్నతి పై అల్లూరి సీతారామరాజు కలెక్టర్‌గా వెళ్తున్న నిశాంతి ఘనంగా వీడ్కోలు







**అమలాపురం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 4**

జిల్లా జాయింట్ కలెక్టర్ గా టి.నిషాంతి బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి తనదైన శైలిలో పలు కార్యక్రమాలను విజయవంతం గా నిర్వహించి యోగాంధ్ర ద్వారా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు, ఈ ఆఫీస్, మీ కోసం కార్యక్రమాలను రాష్ట్రస్థాయిలో ముందంజలో నిలుపుతూ జిల్లా పై చెరగని ముద్ర వేశారని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు.శనివారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ గా టి.నిశాంతి పదోన్నతి పొంది, అల్లూరి సీతారామరాజు జిల్లాకు కలెక్టర్‌గా వెళ్తున్న సందర్భంగా ఆమెకు జిల్లా యంత్రాంగం వీడ్కోలు సభను నిర్వహించి ఆమె జిల్లాకు అందించిన విశేషమైన సేవలను గురించి పలువురు ప్రశంసించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ,భూ సమస్యల పరిష్కారంలో, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నిశాంతి చూపిన చొరవ అమోఘమనీ, క్లిష్టమైన సమయాల్లో శాంతియుతంగా ఉంటూ, అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగడం ఆమె ప్రత్యేకతని జిల్లాస్థాయి అధికారుల పట్ల ఆమె చూపించే గౌరవం, సిబ్బం దికి ఇచ్చే మార్గదర్శకత్వం అందరికీ ఆదర్శనీయమని ఆమె సేవలు ప్రశంసనీయమన్నారు., మన జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి తన అద్భుతమైన పనితీరుతో పదోన్నతి పొంది, అల్లూరి సీతారామరాజు జిల్లాకు జిల్లా కలెక్టర్ బాధ్యతలు చేపట్టడానికి వెళ్తున్నారన్నారు. సుమారు 21 మాసాలు జాయింట్ కలెక్టర్ గా జిల్లా అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారన్నారు.ముఖ్యంగా రెవెన్యూ విషయాల్లో, భూ సమస్యల పరిష్కారం లో, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆమె చూపిన చొరవ అమోఘమన్నారు. రెవెన్యూ క్రీడలు రెవిన్యూ క్విజ్ పోటీలు, రెవెన్యూ కేర్ ఓపెన్ హౌస్ కార్యక్రమాలు ప్రారంభించి తనదైన ముద్ర వేశారన్నారు. తీర ప్రాంతం లో వాతావరణ పరిస్థితులను అంచనా వేసేందుకు రాడారు వ్యవస్థ ఏర్పాటుకు ఆమె కృషి చేశారని త్వరలో రాడార్ కేంద్రం రానున్నదని తెలిపారు. క్లిష్టమైన సమయాల్లో శాంతి యుతంగా ఉంటూ, అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగడం వారి ప్రత్యేకత సహచర అధికారుల పట్ల ఆమె చూపించే గౌరవం, సిబ్బందికి ఇచ్చే మార్గ దర్శకత్వం మనందరికీ ఆదర్శనీయమన్నారు జిల్లా జాయింట్ కలెక్టర్ గా నాకు పరిపాలనలో ఆమె నమ్మకమైన బలంతో కుడిభుజంలా నిలిచారన్నారు. క్షేత్రస్థాయిలో సమస్య ఏదైనా, ఆమె ఉన్నారనే ధైర్యం నాకు ఉండేదన్నారు.?జాయింట్ కలెక్టర్ పదోన్నతి పొంది జిల్లా కలెక్టర్‌గా వెళ్లడం మనందరికీ గర్వకారణమన్నారు. ఒక పరిపాలనా అధికారికి ఉండాల్సిన సహనం, చాక చక్యం, ప్రజల పట్ల మమకారం కలగలిసిన వ్యక్తిత్వం ఆమెదన్నారు.?రెవెన్యూ పౌరసరఫరాల యంత్రాంగాన్ని పరుగులు పెట్టించడంలో ఆమె చూపిన చొరవ అసాధారణమని ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న భూ వివాదాలను, 'రీ-సర్వే' కార్యక్రమాన్ని ఒక యజ్ఞంలా భావించి శరవేగంగా నిర్వహిస్తున్నారన్నారు. క్షేత్రస్థాయికి వెళ్లి రైతులతో నేరుగా మాట్లాడి సమస్యలు పరిష్కరించడం ద్వారా ప్రజల గుండెల్లో ప్రజల అధికారిగా స్థానం సంపాదించుకున్నారన్నారు. ?ప్రభుత్వ పథకాలు అర్హు లైన ప్రతి ఒక్కరికీ చేరాలనే లక్ష్యంతో ఆమె పగలు,రాత్రి శ్రమించారన్నారు.ముఖ్యంగా పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ మరియు గృహనిర్మాణ పథకాల్లో ఎదురయ్యే సాంకేతిక ఇబ్బందులను తన మేధస్సుతో అధిగమించి, మీకోసం రీ సర్వే వంటి ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలలో మన జిల్లాను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలబెట్టారన్నారు. ప్రతి రోజు పరిపాలన అంశాల పట్ల క్షుణ్ణంగా చర్చించి మంచి నిర్ణయాలు తీసుకుంటూ ప్రగతి పథంలో జిల్లాను నడిపించడంలో కీలకపాత్ర వహించారన్నారు.దేవాలయాల ఉత్సవాలు పండుగల నిర్వహణ, బ్లో అవుట్లు తుఫాన్లు గోదావరి వరదల వంటి విపత్తులలో ధైర్య వంతంగా పనిచేసి క్షేత్రస్థాయిలో ఉండి యంత్రాంగాన్ని నడిపించిన తీరు నాకెంతో స్ఫూర్తిని చ్చిందన్నారు.జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ప్రసంగిస్తూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఏ జాయింట్ కలెక్టరు చేయని విధంగా ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపడుతూ శభాష్ అనిపించుకుంటూ ప్రజల మన్ననలు చూర గొన్నారన్నారు.రెవెన్యూ తో పాటు వివిధ సంక్షేమ శాఖలు కార్యకలాపాల లో కీలక నిర్ణయాలు తీసుకుంటూ అధికారులకు ఆమె దిక్సూచిగా వ్యవహరించారన్నారు. రెవెన్యూ పరిపాలన రీ సర్వే పౌరసరఫరాలు ధాన్యం కొనుగోలు అంశాలలో అంకితభావం జవాబుదారితనంతో వ్యవహరిస్తూ జిల్లాను రాష్ట్రంలో ముందంజలో నిలిపారన్నారు.పలువురు జిల్లా అధికారులు ప్రసంగిస్తూ యోగాంధ్ర వృక్షాసనం ద్వారా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులో స్థానం సంపాదించడంలో ప్రధాన పాత్ర పోషించారన్నారు.రెవిన్యూ క్రీడా పోటీలు, క్విజ్ పోటీలు నిర్వహిస్తూ రెవిన్యూ ఉద్యోగుల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టిన ఘనత ఆమెకే దక్కుతుందన్నారు.ఆమె నిర్ణయాత్మక శక్తి సమయంలో ఎంతో మంది ప్రాణాలను,ఆస్తులను కాపాడిందన్నారు.టీమ్ వర్క్ మరియు సమన్వయంతో ?అన్ని శాఖల అధికారులను ఒకే తాటి పైకి తీసుకురావడంలో ఆమె చాకచక్యంగా వ్యవహరించి కింది స్థాయి సిబ్బందికి ఏ చిన్న కష్టం వచ్చినా స్పందిస్తూ వారిలో ధైర్యాన్ని నింపుతూ పని చేయించుకోవడం ఆమె ప్రత్యేక శైలి అన్నారు. ఈ జిల్లాను విడిచి వెళ్తున్నా, ఆమె వేసిన అభివృద్ధి ముద్ర ఇక్కడే ఉంటుందన్నారు ఒక కలెక్టర్‌గా మీరు వెళ్లే జిల్లాలో ఇదే తరహా అంకితభావంతో పని చేసి, ఆ జిల్లాను ప్రగతిపథంలో నడిపిస్తారని నాకు నమ్మకం ఉందన్నారు.ఆమె భవిష్యత్తు ప్రయాణం మరింత సుఖమయంగా, విజయవంతంగా సాగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. పదోన్నతి అనేది ఆమె నిరంతర కృషికి లభించిన గుర్తింపని మీరు వెళ్లే అల్లూరి సీతారామ రాజు జిల్లా మీ నాయకత్వం లో మరిన్ని విజయాలు సాధించాలని మన స్ఫూర్తి గా కోరుకుంటున్నానన్నారు. మీరు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ ఆమెకు నా హృద యపూ ర్వక అభినందనలు శుభాకాంక్షలు తెలియ జేశారు. పదోన్నతి పొంది జిల్లా కలెక్టర్‌గా వెళ్తున్నానన్న సంతోషం ఒకవైపు ఉన్నా, ఇంతకాలం నన్ను ఒక కుటుంబ సభ్యురాలుగా ఆదరించారని పదోన్నతి పై జిల్లా కలెక్టర్ గా వెళుతున్న నిశాంతి అన్నారు.ముందుగా, జిల్లా కలెక్టర్ కి ఆమె హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఒక జాయింట్ కలెక్టర్‌గా నేను తీసుకున్న ప్రతి నిర్ణయంలోనూ నాకు వెన్నుదన్నుగా నిలిచి,నన్ను నడిపించిన గురువు జిల్లా కలెక్టర్ అన్నారు. క్లిష్ట సమయాల్లో వారు చూపిన శాంతి,సమస్యలను పరిష్కరించే వారి శైలి నుండి నేను ఎంతో నేర్చుకున్నానన్నారు. ఈ రోజు నేను జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నానంటే, దానికి వారు నాకు ఇచ్చిన స్వేచ్ఛ, నేర్పిన అనుభవమే కారణమన్నారు.జిల్లాలో నేను సాధించిన విజయాలన్నీ నా ఒక్కడివి కావనీ మనందరి టీమ్ వర్క్ అన్నారు.రీ-సర్వే పనుల సమయంలోనూ,భూ సమస్యల పరిష్కారం లోనూ తహసీల్దార్లు,ఆర్డీవోలు, కింది స్థాయి సిబ్బంది చూపిన అంకిత భావం అసాధారణమన్నారు. పేదలందరికీ ఇళ్ల పట్టాల పంపిణీలో ఆశించిన ఫలితాలు సాధించడానికి క్షేత్రస్థాయిలో సిబ్బంది చేసిన కృషే మూలమన్నారు.జిల్లా ప్రజల నుండి నాకు అపారమైన గౌరవం దక్కిందని "మీకోసం " వంటి కార్యక్రమాల్లో వారి కళ్లల్లో చూసిన ఆశ,సమస్య పరిష్కారమైనప్పుడు వారి ముఖాల్లో కనిపించిన నవ్వు నాలో ఎప్పుడూ ఒక కొత్త ఉత్సాహాన్ని నింపేవన్నారు. ప్రజలకు సేవ చేయడం కంటే గొప్ప తృప్తి ఏదీలేదని స్థానికంగానేను అనుభవ పూర్వకంగా తెలుసుకున్నానన్నారు.నేను ఇక్కడి నుండి వెళ్తు న్నాననీ కానీ ఇక్కడి జ్ఞాపకాలను, ఇక్కడ నేర్చుకున్న అనుభవాన్ని నా వెంట తీసుకువెళు _న్నానన్నారు ఒక అధికారిగా ఏ జిల్లాలో ఉన్నా, ప్రజల శ్రేయస్సే పరమావధిగా పనిచేస్తానని అందరికీ మాట ఇస్తున్నానన్నారు. నన్ను ఇంతగా గౌరవించి, అభినందించిన మీ అంద రికీ మరోసారి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానన్నారు. భవిష్యత్తులో మనందరం ఇదే స్ఫూర్తితో ప్రజా సేవలో కొనసాగాలని కోరుకుంటున్నానన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు జి మమ్మీ, భాగ్యవతి, జిల్లాస్థాయి అధికారులు డిఎస్ఓ ఉదయభాస్కర్ ఆర్టీవో డి శ్రీనివాసరావు,ఏవో కాశీ విశ్వేశ్వరరావు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్‌ను సందర్శించిన అనకాపల్లి జిల్లా అధికారులు





**అమలాపురం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 4**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లోని కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ కార్యాలయాన్ని ఈరోజు అనకాపల్లి జిల్లా, జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సందర్శించారు. ఇటీవల కాలంలో ఈ కేంద్రం చేస్తున్న వినూత్న సేవలను గమనించిన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రతి జిల్లా కలెక్టర్ కార్యాల యంలో ఇలాంటి సెంటర్ అవసరమని పేర్కొంటూ, సమస్య వచ్చిన తర్వాత పరిష్కారం వెతకడం కాకుండా సమస్యలను ముందుగానే సమగ్రంగా నిర్వహించే విధంగా కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ మోడల్‌ను అన్ని జిల్లాలు అమలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో, అనకాపల్లి జిల్లా అధికారులు ఈరోజు కేంద్రాన్ని సందర్శించి,జిల్లా కలెక్టర్ డాక్టర్ మహేష్ కుమార్ రావిరాల ద్వారా కేంద్రం పనితీరు, అక్కడ జరుగుతున్న కార్యక్రమాలపై సమగ్ర వివరాలు తెలుసుకున్నారు. సందర్శనలో చర్చించిన అంశాలు...కేంద్రం స్థాపన ఉద్దేశ్యంనిర్వహణ విధానం సహాయక చర్యలు ఎలా కొనసాగుతున్నాయి? కేంద్రంలో నిర్వహిస్తున్న రికార్డులు, సమావేశాలు ఎదురయ్యే సమస్యలు, వాటి పరిష్కార విధానం అవగాహన కార్యక్రమాలు సిబ్బంది సంఖ్య, వారికి కేటాయించిన బాధ్యతలు టోల్ ఫ్రీ, ల్యాండ్‌లైన్, మొబైల్ ద్వారా వచ్చే ఫిర్యాదుల పరిష్కారం విధానం మొత్తం కార్యకలాపాలపై సిబ్బందితో కలిసి విస్తృతంగా చర్చించారు.,అభ్యర్థుల కేసుల నిర్వహణ, మెయిల్స్ మరియు లెటర్స్ ద్వారా జరిగే కమ్యూనికేషన్ విధానం గురించి అధికారులకు వివరించారు. కేంద్రం పనితీరుపై అధికారుల సందేహాలకు సమగ్ర సమాధానాలు ఇచ్చినట్లు కేంద్ర సమన్వయ అధికారి గోళ్ళ రమేష్ తెలిపారు. ఈ సందర్శన ద్వారా కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ మోడల్‌ను ఇతర జిల్లాల్లో అమలు చేసే దిశగా ఒక ముఖ్యమైన అడుగు పడింది.

## అమరావతి రాజధాని సందర్భంగా

# మురముళ్ళ క్యాంప్ కార్యాలయంలో సంబరాలు


**ముమ్మిడివరం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 4**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టానికి పార్లమెంట్‌లో చట్టబద్ధత లభించి,అమరావతిని రాష్ట్ర రాజధానిగా గుర్తించిన శుభ సందర్భంగా,ఈరోజు పార్టీ ఆదేశాల మేరకు సాయంత్రం నియోజకవర్గంలోని మురముల్ల క్యాంపు కార్యాలయంలో దీపాలు వెలిగించి పండుగ వాతావరణంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మురమళ్ళ లోని శాసనసభ్యుల కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్,ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు పాల్గొన్నారు. అమరావతి బిల్లుకు చట్టబద్ధత కల్పించినందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి, సహకరించిన రాజకీయ పార్టీలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి కూటమి నాయకులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు,



అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని దీపాలు వెలిగించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ



**రిపోర్టర్ కలికిరి ఏప్రిల్ 4 సిటిజన్ టైమ్స్.**

కలికిరి మండలం మేడికుర్తి రెవెన్యూ గ్రామంలో ఈరోజు నుండి పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ ప్రారంభమైంది.మేడి కుర్తి సచివాలయంలో రైతులు తమ పట్టాదార్ పాస పుస్తకాలు పొందవచ్చని మండల డిప్యూటీ తాసిల్దార్ గారు మాట్లాడుతూ రీసెర్వె అనంతరం నూతన పట్టాదారు పాసుపుస్తకాలు అందుబాటులోకి వచ్చాయని రైతులు పొంది సద్వినియోగం చేసుకోవాలని ఏమైనా ఫిర్యాదులు ఉన్నట్లయితే రెవెన్యూ క్లినిక్ ద్వారా సరి చేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ సయ్యద్ అహ్మద్,విఆర్వో ప్రసాద్ రెడ్డి,సర్వేయర్ సలీం భాష, వీఆర్ఏ మల్లి, తదితర సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా మీ భూమి మీ హక్కు కార్యక్రమం

**కుమ్మరి కుంట్ల:( సిటిజన్ టైమ్స్ ): ఏప్రియల్ :04**

ఎన్టీఆర్ జిల్లా, ఏ కొండూరు మండలం, కుమ్మరి కుంట్ల గ్రామంలో మీ భూమి మీ హక్కు కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది రైతులు రాజముద్రగలిగిన పట్టా పాస్ పుస్తకాలు అందుకోవడం జరిగింది. ఇంకా కొంతమంది రైతులకు రావాల్సిన పుస్తకాలను కూడా అందజేస్తామని అధికారులు తెలిపారు. పాస్ పుస్తకాలు అందుకున్న రైతులు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్, వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి సంబంధిత అధికారులు, గుగులోతు రమేష్, మాజీసర్పంచ్. జి.చందు నాయక్, తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షులు బుఖ్య.శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలపై అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నించిన ఎమ్మెల్యే

**ప్రజల ఇబ్బందులపై ఉదాసీనత వహిస్తే సహించేది లేదు: జిల్లా సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్పష్టీకరణ.**

**నియోజకవర్గ సమస్యలపై జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ కి వివరణ - సానుకూలంగా స్పందించిన మంత్రి నాదెండ్ల మనోహర్.**

**నిర్లక్ష్యం వహించిన ఎస్.ఈ ( ఆర్డబ్ల్యూఎస్ )కి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశం.**







**ఏలూరు:( సిటిజన్ టైమ్స్ ): ఏప్రియల్ :04**

దెందులూరు నియోజకవర్గ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ గోదావరి కాలువకు ఎగువన ఉన్న ఉంగుటూరు నియోజకవర్గంలో గుర్రపు డెక్క తూడు తొలగించక పోవడం వల్ల దిగువన ఉన్న దెందులూరు నియోజకవర్గం తీవ్ర ఇబ్బంది పడుతుందని,తమ వద్ద ఉన్న నీటి సంఘాల చైర్మన్లు గుర్రపుడెక్క అడ్డంకులను తొలగించినప్పుడు ఎగువనున్న ఉంగుటూరు నీటి సంఘాలు తొలగించకపోతే అధికారులు చర్యలు చేపట్టకుండా ఎందుకు చోద్యం చూస్తున్నారనిప్రశ్నించారు. డ్రైవింగ్ లైసెన్స్ ల మంజూరు పై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు, ఒక రోజులోనే ఎల్ఎల్ఆర్లు మంజూరు చేయాలని, పెదపాడు మండలంలో పేదల ఇళ్ల నిర్మాణం పేరుతో వైసిపి హయాంలో ప్రజలను మోసం చేసిన వ్యక్తులపై నామమాత్రపు కేసులే కాకుండా రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం ఆస్తులు జప్తు చేయాలని కోరిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్. ఏలూరులోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం ఉదయం జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన జరిగిన జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొని వివిధ శాఖల అధికారులు అవలంబిస్తున్న ఉదాసీనత, నిర్లక్ష్య వైఖరిని ప్రశ్నించారు.. పెండింగ్లో ఉన్న పనులు సత్వరమే పూర్తయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలని, ప్రజలు ఇబ్బంది పడే అంశాల్లో ఇకనైనా ఉదాసీనత విడనాడి సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే తెలిపారు–.– ఆర్ అండ్ బి మరియు పంచాయతీ రాజ్ శాఖదెందులూరు నియోజకవర్గంలో అసంపూర్తిగా నిలిచిన ఏఐబి రహదారులు వర్కులను సత్వరమే పూర్తయ్యేలా పంచాయతీరాజ్ శాఖ అధికారులు ఎందుకు చొరవ తీసుకోవడం లేదు అని ప్రశ్నించారు.? 2019లోనే తాను టెండర్లు పిలిచి మంజూరు చేయించిన వర్కులను ముందుకు తీసుకువెళ్లడంలో అధికారులు ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు? 50 శాతం పూర్తయిన ఏఐబి వర్కులను పూర్తి చేయమని ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసినా కూడా అధికారులు ఆ దిశగా ఎందుకు చర్యలు చేపట్టడం లేదని ప్రశ్నించారు?.. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో రహదారుల నిర్మాణం పేరుతో పిక్ వర్క్ చేసి అర్ధాంతరంగా వదిలేస్తున్నారు అని, దీనివల్ల ఎంతో మంది ప్రజలు అవస్థలు పడి రాళ్ల వల్ల గాయాల పాలవుతున్నారు. ఈ విషయం అధికారులకు పట్టటం లేదా?? అని ప్రశ్నించారు. ప్రజలు ఎంత అవస్థలు పడుతున్నా కూడా కాంట్రాక్టర్లు చేత సత్వరమే పనులు పూర్తయ్యేలాగా ఆయా శాఖల అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు?.. పిక్ వర్క్ చేసి వదిలేసిన రహదారులపై పెండింగ్ వర్క్ లోను సత్వరమే పూర్తి చేయాలని తెలిపారు. ఈ అంశంపై జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ సత్వరమే ఆ రహదారులు సమస్యలు పరిష్కరించేలా అధికారులు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో గ్రామాలలో డ్రైవింగ్ లైసెన్స్ ల పట్ల అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని , అదేవిధంగా గ్రామాలలో ప్రత్యేక మేళాలు నిర్వహించి డ్రైవింగ్ లైసెన్స్ నిమిత్తం ఎల్ఎల్ఆర్లు తక్షణమే మంజూరు చేసే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ రవాణాశాఖ అధికారులకు సూచించారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రవాణా శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గాల వారీగా ఎల్ఎల్ఆర్ మంజూరు శిబిరాలు నిర్వహించాలని, అప్లై చేసినా వారికి అదే రోజు అదే కార్యక్రమం వద్ద సాయంత్రం లోపు ఎల్ఎల్ఆర్ మంజూరు చేసే విధంగా రవాణా శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దెందులూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ గృహ నిర్మాణ శాఖ పరిధిలో దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలం లోని పెదపాడు కలపర్రు ఏ పోరు గోగుంట సహా గ్రామాల్లో కాలనీల నిర్మాణానికి ఏజెన్సీలకు కాంట్రాక్ట్ ఇచ్చారని, మహిళల స్వయం ఉపాధి సంఘాల నిధులను సైతం గత వైసిపి ప్రభుత్వ హయాంలో వారికి అప్పగించడం జరిగిందని, ఈ అంశంలో సొంత ఇంటి నిర్మాణం పేరు చెప్పి ప్రజలను మోసం చేశారని అయితే ఆయా కాంట్రాక్టర్లను పిలిచి మహిళల సంబంధించిన స్వయం సహాయక సంఘాల డబ్బులు ఎందుకు రికవరీ చేయడం లేదని?, ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేసి దోచుకున్న వ్యక్తులపై కఠిన చర్యలు ఎందుకు చేపట్టడం లేదని గృహ నిర్మాణ శాఖ అధికారులను ప్రశ్నించారు. సొంత ఇంటి నిర్మాణం పేరుతో పేదలను మోసం చేసిన వ్యక్తులపై కేవలం క్రిమినల్ కేసులు మాత్రమే పెట్టడం కాదని వాళ్లపై రెవెన్యూ రికవరీ చట్టాలను కూడా అమలు చేసి వాళ్ళ ఆస్తులను జప్తు చేయాలని, తద్వారా బాధితులకు న్యాయం చేయాలని, ఆ విధంగా అధికారులు ఎందుకు చర్యలు చేపట్టడం లేదని? ప్రశ్నించారు.గత వైసిపి ప్రభుత్వం హయాంలో సొంత ఇల్లు కలిగి ఉన్న వ్యక్తులు కూడా అక్రమంగా తిరిగి ఇళ్ల స్థలాలు పొందారు అని, అటువంటి వాటిని తక్షణమే క్యాన్సిల్ చేసి నిజమైన అర్హుడైన పేదవాడికి అందించేలా గృహ నిర్మాణ శాఖ అధికారులు చర్యలు చేపట్టడంలో ఎందుకు నిర్లిప్త వ్యవహరిస్తున్నారు? అని ప్రశ్నించారు. ఈ అంశంపై మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "ఇటువంటి అక్రమాలకు పాల్పడిన వ్యక్తులపై కేవలం కేసులు పెట్టడమే కాకుండా రెవెన్యూ రికవరీ చట్టాన్ని సైతం అమలు చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు..

– **నీటిపారుదల శాఖ..:** దెందులూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ "గోదావరి కాలువను ఈనెల 15వ తేదీ నుంచి నీటి సరఫరా ఆపివేస్తున్నట్లు అధికారులు తెలిపారని, అయితే అటు కృష్ణ ఇటు గోదావరి కాలువలకు చిట్టచివరన ఉన్నటువంటి దెందులూరు నియోజకవర్గం తీవ్ర ఇబ్బందులు పడుతుందని, అందువల్ల రైతులు , మరియు చేపల చెరువుల ఆక్వా రైతులకు సైతం నీటి సరఫరా అందించేందుకు కాలువలను ఈనెల 30వ తేదీ వరకు కూడా నీటి సరఫరా అందించేలా తేదీ పొడిగించాలని, లేదంటే ఎంతోమంది రైతులు తీవ్ర ఇబ్బంది పడే అవకాశం ఉందంటూ, ఈ అంశాన్ని పరిశీలించాలని మంత్రి గారిని కోరారు. ఈ అంశంపై జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ గోదావరి కాలువను ఈనెల 20 వరకు కూడా నీటి పంపిణీ జరిగేలా చర్యలు చేపడుతూ కలెక్టర్ గారి ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి అభ్యర్థన పంపిస్తామని తెలిపారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో జల్జీవన్ మిషన్ ద్వారా చేపడుతున్న పలు పనులకు సంబంధించి స్థానిక ప్రజాప్రతినిధులకు ఎటువంటి సమాచారం లేకుండా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ప్రపోజల్స్ సిద్ధం చేసి పంపించేసారని, వీటి ద్వారా క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలు తెలిసిన ప్రజాప్రతినిధులకు సమస్యలను ప్రయారిటీ విధానంలో పనులు చేసి పరిష్కరించే అవకాశం లేకుండా పోతుందని ఇది పూర్తిగా ఆర్డబ్ల్యూఎస్ అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిలువెత్తు నిదర్శనమని తెలిపారు. ఈ అంశంపై జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వ్యవహరించిన జిల్లా గ్రామీణ నీటి సరఫరా పర్యవేక్షక ఇంజనీర్ త్రినాథ్ బాబుకి షోకాస్ నోటీస్ జారీ చేయాలని జిల్లా కలెక్టర్ గారికి సూచించారు. దెందులూరు నియోజకవర్గం పరిధిలోని నీటి సంఘాల చైర్మన్లు గోదావరి కాలువలోని గుర్రపుడెక్కలను, తూడును, నాచును తొలగించి నీటి సరఫరా లో ఎటువంటి అవాంతరాలు లేకుండా కృషి చేస్తుంటే, ఎగువన ఉన్న ఉంగుటూరు నియోజకవర్గ పరిధిలోని ఉంగుటూరు నీటి సంఘాల చైర్మన్లు ఆ బాధ్యతలు నిర్వర్తించకుండా ఉండటం వల్ల అక్కడ భారీ స్థాయిలో బుర్రపుడెక్క, తుడు , నాచు పేరుకొనుపోయి దిగువనున్న దెందులూరు నియోజకవర్గానికి గోదావరి కాలువ ద్వారా నీటి సరఫరా ఇబ్బంది అవుతుందని ఈ విషయం తెలిసి కూడా అధికారులు ఎందుకు దీనిపై చర్యలు చేపట్టడం లేదని ప్రశ్నించారు.. దీనిపై అధికారులు వివరణ ఇస్తూ రేపటి నుంచి ఎగువనున్న ఉంగుటూరు ప్రాంతం వద్ద గుర్రపుడెక్క తూడు తొలగించే పనులు ప్రారంభించేలా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి , జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి , జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్ సహా జిల్లాలోని పలువురు సహచర శాసనసభ్యులు వివిధ శాఖల జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రజల చిరకాల కోరిక సాకారం చేసిన ఎమ్మెల్యే



**అంపాపురం:( సిటిజన్ టైమ్స్) ఏప్రియల్ :04:**

కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, అంపాపురం గ్రామంలోని,చెరువులు ఊరి ఉమ్మడి ఆస్తులని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత గ్రామస్తులందరి పైన ఉందని ఏపీ ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. శనివారం బాపులపాడు మండలం అంపాపురం గ్రామంలో గత 14 ఏళ్లుగా పూడికతో నిండిపోయి నిరుపయోగంగా మారిన అంపాపురం కోడి కాలవ పునరుద్ధరణ పనులను ఆయన స్థానిక నాయకులు, రైతులతో కలిసి స్వయంగా పరిశీలించారు. ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న ఈ సమస్యను పరిష్కరించినందుకు గ్రామ ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఏలూరు కాలవ నుంచి గ్రామంలోని మూడు ప్రధాన చెరువులకు నీటిని అందించే ఈ కాలవ 14 సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైంది. స్థానికులు సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగానే ఆయన వెంటనే స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అంతేకాక, ఎమ్మెల్యే తన సొంత నిధులతో గతంలో అందించిన మూడు మోటార్ల సహాయంతో నీటిని లిఫ్ట్ చేసి నేరుగా చెరువులు నిండేలా చర్యలు తీసుకుంటున్నారు. గతంలో ఆక్రమణలకు గురైన చెరువులను స్వయంగా పర్యవేక్షిస్తూ బాగు చేయించి అభివృద్ధి చేయడమే కాకుండా, త్వరలో ఈ చెరువుల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని అలానే ఎక్కడెక్కడ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలో చూసి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 14 ఏళ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు గ్రామస్తులు, రైతులు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ పార్టీ అధ్యక్షుల సుంకర రాజా వేణు గోపాల్,బాపులపాడు మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు వలివేటి కిషోర్ , టీడీపీ నాయకులు అల్లంశెట్టి శ్రీమన్నారాయణ, కోడె రేవంత్ ,యాళ్ళ శ్రీధర్, కోడె శ్రీనివాసరావు, దండుబోయిన రాంపండు, పుట్టి నాగరాజు, అల్లంశెట్టి శేషు , మోతుకూరి మాణిక్యాలరావు గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఓ కామెడీ పీస్ లా మాట్లాడుతున్నాడు

**విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని )**

**నందిగామ:( సిటిజన్ టైమ్స్ ): ఏప్రియల్ :04:**



వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఓ కామెడీ పీస్ మాదిరి తయారయ్యాడని విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాద్(చిన్ని) అన్నారు. నందిగామలో శనివారం కేంద్రీయ విద్యాలయ భవనాల పరిశీలనకు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడుతూ.... అమరావతి రాజధాని విషయంలో వైసిపి వైఖరిని తీవ్రంగా ఖండించారు. వైయస్సార్సీపి నాయకుడు జగన్ మోహన్ రెడ్డి ఓ కామెడీ పీస్ ల మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు. ఏ రాష్ట్రానికైనా రాజధాని అంటే ఒక మహత్తర ప్రదేశం అన్నారు. కానీజగన్మోహన్ రెడ్డి రాజధానిని కామెడీ పీస్ గా మార్చాడన్నారు. మావిగన్ అంటూ నోటికొచ్చినట్లుగా జగన్ మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. జగన్ వంటి కామెడీ పీస్ లు రాష్ట్ర రాజకీయాలలో పనికిరారన్నారు. అమరావతి రాజధాని కి చట్టబద్ధత కల్పించడం వైసీపీకి మింగుడు పడటం లేదన్నారు. అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించే బిల్లు ఆమోదం పొందే సమయంలో నేను పార్లమెంటులో లోక్ సభ సభ్యుడుగా ఉన్నందుకు ఎంతో గర్వంగా ఫీల్ అవుతున్నా అంటూ ఎంపీ శివనాథ్ అన్నారు. అమరావతి శాశ్వత రాజధాని అయినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. అమరావతి రాజధాని అంటే రాష్ట్రంలో కామెడీ పీస్ జగన్, వైసిపి కామెడీ పీసులు తప్ప అందరూ సంతోషంగా ఉన్నారన్నారు. అమరావతి రాజధాని చట్టబద్ధత బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందేలా ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన కృషి మరువలేనిదని చెప్పారు. పార్లమెంటులో బిల్లు ఆమోదం పొందేందుకు చంద్రబాబు చేసిన కృషిని దేశంలో అన్ని పార్టీల నాయకులు కొనియాడుతుంటే ఆనందం పట్టలేకపోయామని, దేశంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు అమరావతి రాజధాని ప్రాంతంగా వర్ధిల్లాలని భావించారన్నారు. వైసిపి పార్టీ మాత్రం అమరావతి రాజధాని బిల్లు విషయంలో ఏ విధంగా నడుచుకుందో ప్రజలంతా చూశారన్నారు. వైసీపీ వంటి పార్టీ త్వరలో రాష్ట్రంలో కనుమరుగు కావడం ఖాయం అన్నారు.

## ఐదు కోట్ల ప్రజల కలల రాజధాని అమరావతి

*రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యసనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు*



**అమలాపురం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 4**

పార్లమెంటులో అమరావతిని రాజధానిగా ప్రకటించే బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా మెట్ల రమణబాబు అమలాపురం లోని తన స్వగృహంలో పార్టీ నాయకులతో దీపాలు వెలిగించి ఆనందాన్ని వ్యక్తం చేశారులి. ఈ సందర్భంగా రమణబాబు మాట్లాడుతూ, అమరావతి రాజధాని నిర్మాణం రాష్ట్ర అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు... పార్లమెంట్లో బిల్లు ఆమోదం పొందడం రాష్ట్ర ప్రజల ఆశయాలకు ప్రతిబింబమని తెలిపారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అమరావతి అభివృద్ధి పునఃప్రారంభం అవుతుందని, దీని ద్వారా ఆర్థిక, సామాజిక రంగాలలో వేగవంతమైన పురోగతి సాధ్యమవుతుందని రమణబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ చారిత్రాత్మక నిర్ణయానికి కేంద్ర మరియు రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, అమరావతి నిర్మాణానికి అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

## ఉపద్రష్ట నాగాఆదిత్యకు ఉగాది పురస్కారం



**అమలాపురం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 4**

పట్టణంలోని ప్రముఖ పంచాంగ కర్త శ్రీ ఉపద్రష్ట కృష్ణమూర్తి ప్రధమ కుమారుడు నాగా ఆదిత్యకు ఉగాది పుష్కారం లభించింది. జ్యోతిష్య ముహూర్త వాస్తు శిరోమణ బిరుదాంకిత ఉపద్రష్ఠ నాగాదిత్య కి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఆకెళ్ళ నారాయణమూర్తి ఆధ్వర్యంలో ఈ పురస్కారం లభించింది.అమలాపురం మంత్రి ప్రగడ సత్రం చైర్మన్ గొర్తి పవన్, ప్రముఖులు వై సుబ్బలక్ష్మి, బిజెపి రాష్ట్ర నాయకురాలు అయినటువంటి చిట్టూరి రాజేశ్వరి,రాణి శ్రీనివాస్, వీరభద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మాజీగూడెంలో ఆటోని ఢీ కొట్టిన లారీ



**లింగపాలెం (సిటిజెన్ టైమ్స్) ఏప్రిల్ 04**

లింగాపాలెం మండలం ధర్మాజీగూడెం సమీపంలో శనివారం ఉదయం ప్రమాదం జరిగింది ఆటోని లారీ ఢీకొట్టింది ఆటోలో ప్రయాణిస్తున పలువురు గాయపడ్డారు అటుగా వెళ్తున్న ఎమ్మెల్యే రోషన్ కుమార్ వెంటనే స్పందించి హుటాహుటిన సంఘటన స్థలంలో దిగి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు మెరుగైన వైద్యం అందించే విధంగా చర్యలు చేపట్టరూ.

## ప్రజా దర్బార్లో వినతుల స్వీకరణ

**లింగపాలెం:( సిటిజన్ టైమ్స్ ): ఏప్రిల్ :04**

ఏలూరు జిల్లా, లింగపాలెం మండలం, కొనిజర్ల గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలు వారికి ఉన్న సమస్యలను వినతి పత్ర రూపంలో ఎంపీడీవో వాణి కి అందించడం జరిగింది. ఎంపీడీవో మాట్లాడుతూ మీరు ఇచ్చిన మీ సమస్యల వినత పత్రాలని స్థానిక ఎమ్మెల్యే సొంగ. రోషన్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధముగా చర్యలు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాజధానిపై జగన్ విధ్వంసం... అమరావతిపై చంద్రబాబు విజయం.

- అమరావతిని ఆర్థిక శక్తిగా మార్చి రాష్ట్ర అభివృద్ధి - జగన్ విధ్వంసానికి చెక్... అమరావతి జయభేరి

- పార్లమెంట్‌లో 50కి పైగా పార్టీల మద్దతు... వైసీపీ వాకౌట్ షాక్ - అభివృద్ధి చేసిన చంద్రబాబు... అడ్డుకున్న జగన్

- మూడు రాజధానుల పేరుతో మూడు ప్రాంతాల్లో చిచ్చు - విశ్వసనీయతపై మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదు

- జగన్‌పై విరుచుకుపడ్డ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**అమరావతి/మంగళగిరి,:( సిటిజన్ టైమ్స్ ):ఏప్రిల్ 04:**

రాష్ట్ర రాజధాని అమరావతి విషయంలో గత ఐదేళ్లలో జరిగిన పరిణామాలు చూస్తే జగన్ పాలన పూర్తిగా విధ్వంసానికి ప్రతీకగా నిలిచిందని, అదే సమయంలో ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమరావతి పునర్నిర్మాణం విజయపథంలో దూసుకెళ్తోందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను ప్రజలకు తెలియజేయడం ప్రభుత్వం బాధ్యత అని, గత వారం రోజులుగా 5 కోట్ల మంది ప్రజలు ఆనందోత్సవాలతో పండుగ చేసుకుంటున్నారని తెలిపారు. శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో పార్లమెంట్, రాజ్యసభలో ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్, అయోధ్య రామమందిరం, సి ఎ ఎ, వక్ఫ్ బిల్లు సవరణ, మతమార్పిడి వ్యతిరేక చట్టాలు వంటి అనేక అంశాలపై రాజకీయ పార్టీల మధ్య విభేదాలు వచ్చినా ఎక్కడా ఏకాభిప్రాయం రాలేదని అన్నారు. అయితే అమరావతి చట్టబద్ధత విషయంలో దేశంలోని 50కి పైగా రాజకీయ పార్టీలు మద్దతు తెలపగా కేవలం వైసీపీ మాత్రమే వ్యతిరేకించి పార్లమెంట్‌లో వాకౌట్ చేసిందని విమర్శించారు. తెలుగు జాతి రాజధాని అమరావతిపై జగన్మోహన్ రెడ్డికి ఉన్న కక్ష చరిత్ర చూస్తే అర్థమవుతుందని, చంద్రబాబు ఎప్పుడూ ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా 5 కోట్ల మంది ఆంధ్రుల అభివృద్ధినే దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకున్నారని చెప్పారు. 2014లో రాష్ట్ర విభజన సమయంలో కూడా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు నష్టం జరగకుండా చివరి నిమిషం వరకు పోరాడిన నాయకుడు చంద్రబాబు నాయుడు అని గుర్తుచేసి, అడ్డగోలుగా రాష్ట్రాన్ని విడదీసి ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేకుండా చేశారని విమర్శించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ప్రాంతాలు, వర్గాల మధ్య విభేదాలు రాకుండా అన్ని రాజకీయ పార్టీలను ఒక తాటిపైకి తీసుకొచ్చి, హైదరాబాద్‌లో 13 గంటల పాటు ఎమ్మెల్యేలతో చర్చలు జరిపి అందరి అభిప్రాయంతోనే అమరావతిని రాజధానిగా ప్రకటించారని తెలిపారు. ఆ సమయంలో వైసీపీ కూడా అమరావతికి సంపూర్ణ మద్దతు తెలిపిందని, "ఇక్కడే ఇల్లు కట్టుకుంటాను, రాజధానిని మార్చను" అన్న జగన్ అధికారంలోకి వచ్చాక మాట మార్చి అమరావతిని శ్మశానం, ఎడారి అంటూ దూషించారని, ఒక జాతి, కులంపై నీచ వ్యాఖ్యలు చేయించారని మండిపడ్డారు. అమరావతిలో అవినీతి జరిగిందని ఆరోపించినా ఒక్కటి కూడా నిరూపించలేకపోయారని అన్నారు. మూడు రాజధానుల పేరుతో రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టారని, విశ్వసనీయత గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదని, రాజధాని విషయంలో తొమ్మిది సార్లు మాట మార్చారని విమర్శించారు. అమరావతిని నమ్మి 29 వేల మంది రైతులు 34 వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చారని, ఇది సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్ కావడంతో ప్రభుత్వ ఖజానా నుంచి రూపాయి ఖర్చు అవసరం లేదన్నారు. 2014--2019 మధ్య టీడీపీ హయాంలో 54 వేల కోట్లతో ఇరిగేషన్ ప్రాజెక్టులు చేపట్టి, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేశామని, కానీ 2019లో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని అప్పుల మయం చేసి అభివృద్ధిని పాతరేసారని విమర్శించారు. 2024లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేవలం 18 నెలల్లోనే జగన్ చేసిన విధ్వంసాన్ని సరిచేసే పనులు ప్రారంభించి అమరావతి అభివృద్ధి, భోగాపురం ఎయిర్‌పోర్ట్, మూలపేట పోర్ట్ నిర్మాణం, కొత్త పెట్టుబడులు తీసుకువస్తున్నామని తెలిపారు. పోలవరం ప్రాజెక్ట్ డయాఫ్రం వాల్‌ను 18 నెలల్లో పూర్తి చేసి త్వరలోనే ప్రాజెక్ట్‌ను జాతికి అంకితం చేస్తామని, వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను 13 వేల కోట్లతో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లామని చెప్పారు. రాయలసీమలో లిఫ్ట్ ఇరిగేషన్ ఆగిపోయిందని అబద్ధాలు చెప్పిన వైసీపీని తప్పుబట్టి, 18 నెలల్లోనే సీమలో 2,200 కోట్లతో పనులు చేపట్టి కుప్పం వరకు నీరు తీసుకువచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. ప్రజల ఆనందాన్ని చెడగొట్టేందుకు "మావిగన్" అనే కొత్త నాటకంతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని, జగన్‌కు వైసీపీలోనే మద్దతు లేదని, ప్రజలు ప్రశ్నిస్తే రాజకీయాల్లో ఉండలేరని హెచ్చరించారు. అమరావతి తెలుగు ప్రజల భవిష్యత్తు అని స్పష్టం చేసిన అచ్చెన్నాయుడు, అమరావతిని ఆర్థిక శక్తిగా మార్చి అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, అనగాని సత్యప్రసాద్ పాల్గొన్నారు.

## ఐదు కోట్ల ప్రజల కలల రాజధాని అమరావతి

### మంత్రి వాసంశెట్టి సుభాష్



**అమలాపురం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 4**

పార్లమెంటులో అమరావతిని రాజధానిగా ప్రకటించే బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ విజయవాడలోని తన నివాసంలో దీపం వెలిగించి ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,అమరావతి రాజధాని నిర్మాణం రాష్ట్ర అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు.పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం పొందడం రాష్ట్ర ప్రజల ఆశయాలకు ప్రతిబింబమని తెలిపారు.రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అమరావతి అభివృద్ధి పునఃప్రారంభం అవుతుందని, దీని ద్వారా ఆర్థిక,సామాజిక రంగాలలో వేగవంతమైన పురోగతి సాధ్యమవుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ చారిత్రాత్మక నిర్ణయానికి కేంద్ర, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, అమరావతి నిర్మాణానికి అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

## మాచర్ల ప్రభుత్వ ఉద్యోగినిపై అత్యాచార యత్నం నిందితులపై చర్యలకు సీఎం చంద్రబాబు ఆదేశం.




**అమరావతి, :( సిటిజన్ టైమ్స్): ఏప్రిల్ 04**

మాచర్ల పట్టణంలో ఓ ప్రభుత్వ ఉద్యోగినిపై ఆగంతకుడు అత్యాచార యత్నం చేసిన ఘటనలో త్వరితగతిన నిందితుణ్ని అరెస్టు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలీసు అధికారులను ఆదేశించారు. పంచాయితీరాజ్ శాఖలో కార్యాలయ సబార్డినేట్‌గా పనిచేస్తున్న మహిళ ఇంట్లోకి ఒక అగంతకుడు చొరబడి అత్యాచార యత్నానికి పాల్పడ్డాడని అధికారులు తెలిపారు. నిందితుడ్ని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆదేశించారు. ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేసి బాధితురాలిని వైద్య పరీక్షల కోసం గుంటూరు జీజీహెచ్‌కు తరలించినట్టు అధికారులు వివరించారు. అదనపు ఎస్పీ నేతృత్వంలో నిందితుణ్ని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్టు పోలీసు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఘటనకు సంబంధించి కొందరు అనుమానితుల్ని అదుపులోకి తీసుకున్నామని వివరించారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా మహిళలపై నేరాలకు పాల్పడే వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని చెప్పాలని సీఎం ఆదేశించారు.

## జనసేనచే బాధితునకి ఆర్థిక సహాయం

**ముమ్మిడివరం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 4**

నియోజకవర్గం లోని,గేదెల్లంక గ్రామం గుద్దటి దుర్గాదేవి ప్రమాదవశాత్తు బిల్డింగ్ పై నుంచి పడి మంచానికి పరిమితమై ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుందని తెలుసుకున్న సూరపురెడ్డి సురేష్, ఈరోజు గారపాటి కేశవ నందన్ పుట్టినరోజు సందర్భంగా బాబు తల్లిదండ్రులు దుర్గ,రవి సత్యనారాయణ దంపతుల సహకారంతో 3000 రూపాయలు, జనసేన నాయకులు గుద్దటి జమీ సహకారంతో 1000 రూపాయలు వానపల్లిపాలెం యువత సహకారంతో1000 రూపాయలు మొత్తంగా 5000 రూపాయలు జనసేన నాయకులు జమీ చేతుల మీదుగా ఇవ్వటం జరిగింది. దీనికి గాను ఆమె దాతలకు ధన్యవాదాలు తెలిపింది.ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.



## సేవా పథంలో జక్కంపూడి గణేష్ జన్మదిన వేడుకలు

### రక్తదానంతో చాటుకున్న మానవత్వం



**అమలాపురం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 4**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన రాష్ట్ర నాయకులు జక్కంపూడి గణేష్ పుట్టినరోజు వేడుకలు అమలాపురంలో సేవా స్ఫూర్తితో ఘనంగా జరిగాయి. కొలగాని నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం సామాజిక బాధ్యతను చాటిచెప్పింది. ?స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలోని శ్రీ రాజరాజేశ్వరి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకల్లో భాగంగా నిర్వహించిన సహస్ర బ్లడ్ బ్యాంక్, బుద్దాల బ్లడ్ బ్యాంకు ఆధ్వర్యంలో రక్తదానశిబిరం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. యువత సేవా మార్గం అనే నినాదంతో అనేక మంది యువకులు స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తదానం చేశారు.అలానే వైద్య శిబిరం ఏర్పాటు చేసారు. అమలాపురం గడియారస్తంభం సెంటర్లో చలివేంద్రాన్ని కూడా ప్రారంభించారు.ఒక రాజకీయ వేడుకను ఇలాంటి సామాజిక హిత కార్యక్రమంగా మార్చడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం పార్టీ ముఖ్య నాయకుల సమక్షంలో అమలాపురం పార్లమెంట్ పరిశీలకులు జక్కంపూడి విజయలక్ష్మి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్, ?అమలాపురం అసెంబ్లీ పరిశీలకులు కటకంశెట్టి ఆదిత్య, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయిన శ్రీను, అమలాపురం నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు దూడల ఫణి, చీకట్ల కిషోర్,గొవ్వాల రాజేష్,సుంకర సుధ,ఏలూరిఅయ్యప్ప తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ తన బిడ్డపై కార్యకర్తలు, నాయకులు చూపిస్తున్న ఆదరాభిమానాలను చూసి పులకించిపోయారు."తన తండ్రి ఆశయాలకు అనుగుణంగా గణేష్ ప్రజల మనిషిగా ఎదుగుతున్నాడనీ, భవిష్యత్తులో మీ అందరి సహకారం,ఆశీస్సులు తనపై ఉండాలని, ప్రజల కోసం పనిచేసే శక్తిని దేవుడు అతనికి ప్రసాదించాలని" ఆమె కోరారు.

## సూరపరెడ్డి సురేష్ చే ఆర్థిక సహాయం



**ఉప్పలగుప్తం, సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 4**

మండలం లోని,మునిపల్లి గ్రామం ఇటీవీలే భర్తను పోగొట్టుకుని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న లంకలపల్లి సత్యమంగాతాయారు కష్టాలు పెనుమల్లె వెంకన్న ద్వారా తెలుసుకున్న సూరపురెడ్డి సురేష్ ఈరోజు అరిగెల నాని పుట్టినరోజు సందర్భంగా అతని తండ్రి పెద్దలు, సమాజ సేవకులు అరిగెల బలరామమూర్తి సహకారంతో 5000 రూపాయలు, వానపల్లి పాలెం గ్రామ యువత సహకారంతో 5000 రూపాయలు మొత్తంగా పదివేల రూపాయలు10,000 రూపాయలు గ్రామ పెద్దలు చేతుల మీదగా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యాళ్ళ బాబ్జి,నూకల రాజా,నిమ్మకాయల రాము, ఈశ్వరరావు,నిమ్మకాయల సాయి మరియు ఆకుల వీరబాబు పాల్గొన్నారు.దీనికిగాను ఆమె దాతలకు ధన్యవాదాలు తెలిపింది.

## సవరపాలెం గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారిగా గరిమెళ్ళ రవి



**అమలాపురం రూరల్ సిటిజన్ టైమ్స్ ఏప్రియల్ 04**

అమలాపురం నియోజకవర్గం అమలాపురం మండలం సవరపాలెంగ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారిగా అమలాపురం డిప్యూటీ ఎంపీడీవో (ఎస్ జి ఎస్ డబ్ల్యు) గరిమెళ్ళ రవి శనివారం బాధ్యతలు స్వీకరించారు. తొలుత ప్రత్యేక అధికారి రవి కి పంచాయతీ అభివృద్ధి అధికారి పిఎస్ వి సూరిబాబు. సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన పంచాయతీ అధికారి గదిలో బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా గ్రామంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం సవరపాలెం పంచాయతీ అభివృద్ధి అధికారి పి.ఎస్. వి. సూరిబాబు వీఆర్వో రాజేష్,డీఏ శ్రీనివాసు,ఇంజనీరింగు అసిస్టెంట్ మురళి,మహిళా పోలీస్ భాగ్యలక్ష్మి,వెటర్నరీ అసిస్టెంట్ మౌనిక,ఎఎన్ఎమ్ పుష్పవతి,ఎమ్ఎల్ హెచ్ పి.రమాదేవి,గుమస్తా శీను, గ్రామ ప్రత్యేక అధికారి రవిని మర్యాద పూర్వకంగా కలిశారు.

## కేంద్ర సమాచార కమిషనర్ పర్యటన



**విశాఖపట్నం,సిటిజన్ టైమ్స్, ఏప్రిల్ 04 :**

కేంద్ర సమాచార కమిషనర్(సీఐసీ) సుధారాణి రేలంగి 6, 7వ తేదీల్లో ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో పర్యటించనున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఆరో తేదీన ఢిల్లీ నుంచి విశాఖ చేరుకుంటారు. 07వ తేదీ ఉదయం 10.00 గంటల నుంచి దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ లో జరిగే దక్షిణ ప్రాంత లా రివ్యూ కన్సల్టేషన్ ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొంటారు. పర్యటన నేపథ్యంలో ప్రోటోకాల్, భద్రత, రవాణా తదితర ఏర్పాట్లపై అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

## జనసేనచే బాధితునకి ఆర్థిక సహాయం



**ముమ్మిడివరం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 4**

: నియోజకవర్గం లోని,గేదెల్లంక గ్రామం గుద్దటి దుర్గాదేవి ప్రమాదవశాత్తు బిల్డింగ్ పై నుంచి పడి మంచానికి పరిమితమై ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుందని తెలుసుకున్న సూరపురెడ్డి సురేష్, ఈరోజు గారపాటి కేశవ నందన్ పుట్టినరోజు సందర్భంగా బాబు తల్లిదండ్రులు దుర్గ,రవి సత్యనారా యణ దంపతుల సహకారంతో 3000 రూపాయలు, జనసేన నాయకులు గుద్దటి జమీ సహకారంతో 1000 రూపాయలు వానపల్లిపాలెం యువత సహకారంతో1000 రూపాయలు మొత్తంగా 5000 రూపాయలు జనసేన నాయకులు జమీ చేతుల మీదుగా ఇవ్వటం జరిగింది. దీనికి గాను ఆమె దాతలకు ధన్యవాదాలు తెలిపింది.ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.



# వారణాసి సినిమాపై ఇంట్రెస్టింగ్ అప్ డేట్!



సూపర్ స్టార్ మహేష్ కథానాయకుడిగా దర్శక ధీరుడు రాజమౌళి దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా -వారణాసి- తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం షూటింగ్ శర వేగంగా జరుగుతోంది. చిత్రీకరణ మొదలైన నాటి నుంచి రాజమౌళి అండ్ కో ఎక్కడా గ్యాప్ తీసుకోకుండా పని చేస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లో ముందుగా ప్రకటించిన సమయానికే రిలీజ్ చేయాలని కట్టుబడి టీమ్ పని చేస్తోంది. ఈనేపథ్యంలో సినిమాకు సంబంధించి ఇంట్రెస్టింగ్ అప్ డేట్ ఒకటి వెలుగులోకి వచ్చింది. మహేష్ తన పార్ట్ షూటింగ్ ను సెప్టెంబర్ లేదా? అక్టోబర్ కల్లా పూర్తి చేస్తారని తెలిసింది. అనంతరం కీరవాణి బ్యాక్ గ్రౌండ్ స్కోర్ పనులు మొదలు పెట్టాలని ప్లాన్ చేసుకుంటున్నారుట.సాధారణంగా రాజమౌళి సినిమాలంటే షూటింగ్ పూర్తి చేయడానికి సమయం తీసుకుంటారు. కానీ -వారణాసి- విషయంలో మాత్రం జక్కన్న పక్కా ప్లానింగ్‌తో షూటింగ్‌ను పరుగులు పెట్టిస్తున్నారు. ఓవైపు మహేష్ పై సన్నివేశ్యాలు చిత్రీకరిస్తుండగా మరోవైపు ఇతర పాత్రలకు సంబంధించిన షూటింగ్ కూడా ఏక కాలంలో జరుగుతోంది. కీలక షూట్ లో రాజమౌళి ఉండగా , మిగతా పార్ట్ కు సంబంధించిన షూట్ లో ఆయన టీమ్ పని చేస్తోంది. హీరోపై సన్ని వేశాల చిత్రీకరణ పూర్తయిందంటే మెజార్టీ పార్ట్ షూటింగ్ మొత్తం పూర్తయినట్లే.అప్పటి నుంచి షూటింగ్ పరంగా పెద్దగా ఫోకస్ చేయాల్సిన పని తగ్గుతుంది. సెట్ లో రాజమౌళి ఉన్నా? లేకపోయినా ఆయన టీమ్ మిగతా పనుల్ని సునాయాసంగా పూర్తి చేస్తుంది. అలాగే రాజమౌళి ప్రతి సినిమాకు విజువల్ ఎఫెక్ట్స్, ఇతర సాంకేతిక విభాగాలకు ఎక్కువ సమయాన్ని కేటాయిస్తారు. అయితే -వారణాసి- విషయంలో షూటింగ్‌తో పాటు సమాంతరంగా సాంకేతిక పనులను కూడా పూర్తి చేసేలా టీమ్ ప్లాన్ చేస్తోంది. మహేష్ బాబు షూటింగ్ పూర్తి చేసిన తర్వాత సినిమాను పూర్తి స్థాయిలో ఆవిష్కరించేందుకు కావాల్సిన సమయాన్ని రాజమౌళి తెలివిగా సద్వినియోగం చేసుకుంటారు.

ఇలా చేయడం వల్ల -వారణాసి- అనుకున్న సమయానికి విడుదల కావడానికి ఎంతో దోహదపడుతుంది. ఈ చిత్రాన్ని గ్లోబల్ స్థాయిలో రిలీజ్ ప్లాన్ చేస్తోన్న సంగతి తెలిసిందే. ఏకంగా 120 దేశాల్లో రిలీజ్ చేస్తున్నారు. ఒకేసారి ఇన్ని దేశాల్లో రిలీజ్ చేయడం అన్నది చిన్న టాస్క్ కాదు. రిలీజ్ కు సంబంధించి గ్లోబల్ స్థాయిలో పెద్ద పెద్ద ఏజెన్సీలు, పంపిణీ సంస్థలతో సంప్రదింపులు జరపాల్సి ఉంటుంది. అందుకు కూడా సమయం ఎక్కువగానే పడుతుంది. అయితే రాజమౌళి లాంటి లెజెండ్ కు అదేం పెద్ద పని కాదు. ఆస్కార్ తో అంతర్జాతీయంగా తనకున్న గుర్తింపుతో అనుకున్న గొప్పగా పాన్ వరల్డ్ లో రిలీజ్ చేస్తారు.



## ఇంపాక్ట్‌గా వచ్చి ఇరగదీసిన రిజ్వీ.. ముంబైపై ఢిల్లీ క్యాపిటల్స్ ఘన విజయం..



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ లో భాగంగా ఢిల్లీలోని అరుణ్ జైట్లీ మైదానంలో జరుగుతున్న పోరులో ఢిల్లీ క్యాపిటల్స్ 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచులో ఇంపాక్ట్ ప్లేయర్ గా వచ్చిన సమీర్ రిజ్వీ (90 పరుగులు) మరోసారి అసలైన పైసా వసూల్ పర్ఫార్మెన్స్ అంటే ఏంటో చూయించాడు. టాస్ గెలిచిన ఢిల్లీ కెప్టెన్ అక్షర్ పటేల్ మొదట ఫీల్డింగ్ తీసుకున్నాడు. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ జట్టు 6 వికెట్ల నష్టానికి 162 పరుగులు చేసింది. ముంబై బ్యాటర్లలో సూర్యకుమార్ యాదవ్ (51) హాఫ్ సెంచరీ చేయగా, రోహిత్ (35), నమన్ ధీర్ (28) అద్భుతమైన బ్యాటింగ్ తో కీలక పాత్ర పోషించారు. అనంతరం 163 పరుగుల లక్ష ఛేదనకు దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు ఆదిలోనే బిగ్ షాక్ తగిలింది. స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ మరోసారి ఘోరంగా విఫలం కాగా.. ఆ తర్వాత బ్యాటింగ్ కి వచ్చిన నితీష్ రాణా (0) రనౌట్ అయ్యాడు. దీంతో కేవలం 7 పరుగులకే ఢిల్లీ కీలకమైన రెండు వికెట్లను నష్టపోయింది. ఓపెనర్ పతుమ్ నిస్సంకతో కలిసి ఇంపాక్ట్ ప్లేయర్ సమీర్ రిజ్వీ 66 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. అనంతరం మిచెల్ శాంట్నర్ బౌలింగ్ లో నిస్సంక (30 బంతుల్లో 6 ఫోర్లు ఒక సిక్సుతో 44 పరుగులు) కొట్టిన బంతి నేరుగా మయాంక్ మార్కండే చేతిలో పడటంతో పెవిలియన్ కి వెళ్లిపోయాడు.

ఇక ఇంపాక్ట్ ప్లేయర్ గా వచ్చిన రిజ్వీ మరోసారి తన ఇంపాక్ట్ చూపించాడు. తనదైన ట్రేడ్ మార్క్ షాట్స్ తో కష్టాల్లో ఉన్న జట్టుని సమీర్ ( 51 బంతుల్లో 7 ఫోర్లు 7 సిక్సులతో 90 పరుగులు) అర్ధ శతకంతో మ్యాచని విజయ తీరాలకు చేర్చగా.. చివర్లో డేవిడ్ మిల్లర్ (21లి), ట్రిస్టన్ స్టబ్స్(3లి) మరో 18.1 ఓవర్లలోనే మ్యాచ్ ని కంప్లీట్ చేసేశారు. దీంతో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఇక, ముంబై ఇండియన్స్ బౌలర్లలో మిచెల్ శాంటర్న్, దీపక్ చాహర్, కార్బిన్ బాష్ తలో వికెట్ పడగొట్టారు.

## టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకున్న రాజస్థాన్.. కెప్టెన్నే మార్చేసిన గుజరాత్




ఐపీఎల్ 2026లో భాగంగా అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరుగుతున్న కీలక పోరులో రాజస్థాన్ రాయల్స్ టాస్ గెలిచింది. రాజస్థాన్ కెప్టెన్ రియాన్ పరాగ్ టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ తీసుకున్నాడు. ఈ మైదానంలో స్కోరును డిఫెండ్ చేయడం సులభమని భావించిన పరాగ్ ప్రత్యర్థిని ఒత్తిడిలోకి నెట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. మరోవైపు గుజరాత్ టైటాన్స్ (GT) జట్టుకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆ జట్టు రెగ్యులర్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కండరాల నొప్పితో (Muscle Spasm) ఈ మ్యాచ్‌కు దూరం అయ్యాడు. అతని స్థానంలో స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ జట్టు పగ్గాలను చేపట్టాడు. రాజస్థాన్ కెప్టెన్ రియాన్ పరాగ్ మాట్లాడుతూ.. ముందుగా బ్యాటింగ్ చేయడం తమకు సరైన నిర్ణయం.. పిచ్ పరిస్థితులకు అనుగుణంగా ఆడాల్సిన అవసరం ఉందని తెలిపారు. సుమారు 210 పరుగుల భారీ స్కోరు సాధించి, దానిని డిఫెండ్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. జట్టు అన్ని పరిస్థితుల్లో ఆడగలిగే విధంగా తయారవ్వాలని ఆకాంక్షించారు. ఇక తుది జట్టులో రెండు మార్పులు చేశాం.. బ్రిజేష్ స్థానంలో తుషార్ దేశ్‌పాండే చోటు దక్కించుకున్నాడు. అలాగే రవి బిష్ణోయ్ స్థానంలో శుభమ్ దూబే జట్టులోకి వచ్చాడని పేర్కొన్నాడు. గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ రషీద్ ఖాన్ మాట్లాడుతూ.. తాము టాస్ గెలిచి ఉంటే ముందుగా బౌలింగ్ చేయాలని అనుకున్నాం.. శుభ్‌మన్ గిల్‌కు కండరాల సమస్యతో ఈ మ్యాచ్ ఆడటం లేదు.. త్వరలోనే తిరిగి జట్టులోకి వస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాం.. కొత్త ఆటగాడు కేకే తన తొలి మ్యాచ్ ఆడుతున్నాడు.. అతని ప్రదర్శనను చూడటానికి ఆసక్తిగా ఉన్నామని చెప్పారు. గత మ్యాచ్‌లోనూ జట్టు మంచి క్రికెట్ ఆడిందని, ఈ మ్యాచ్‌లో 100 శాతం సామర్థ్యంతో ఆడాల్సిన అవసరం ఉందని తెలిపాడు.

**తుది జట్లు:**

రాజస్థాన్ రాయల్స్: యశస్వి జైస్వాల్, వైభవ్ సూర్యవంశీ, ధ్రువ్ జురెల్(ష), రియాన్ పరాగ్(ష), షిమ్రాన్ హెట్మెయర్, డోనోవన్ ఫెరీరా, రవీంద్ర జడేజా, జోఫ్రా ఆర్చర్, నాంద్రే బర్గర్, తుషార్ దేశ్‌పాండే, సందీప్ శర్మ

గుజరాత్ టైటాన్స్: కుమార్ కుషాగ్రా, సాయి సుదర్శన్, జోస్ బట్లర్(ష), గ్లెన్ ఫిలిప్స్, వాషింగ్టన్ సుందర్, రాహుల్ తెవాటియా, రషీద్ ఖాన్(ష), కగిసో రబడ, అశోక్ శర్మ, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ కృష్ణ

## ధోనీ రికార్డ్ బ్రేక్ చేసిన హిట్ మ్యాన్.. ఆరెంజ్ క్యాప్‌ని కైవసం చేసుకున్న రోహిత్



ఐపీఎల్ 2026 ప్రారంభం నుంచే రోహిత్ శర్మ విధ్వంసకర బ్యాటింగ్ చేస్తున్నాడు. కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో కేవలం 38 బంతుల్లో 78 రన్స్ చేయగా.. ఈరోజు (2026, ఏప్రిల్ 4న) ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన రెండో మ్యాచ్‌లోనూ 26 బంతుల్లో 35 పరుగులు చేసి మొత్తం 113 పరుగులతో అత్యధిక రన్స్ చేసిన బ్యాటర్ల జాబితాలో నెంబర్ స్థానానికి చేరుకున్నాడు. ప్రస్తుతం పంజాబ్ కింగ్స్ ప్లేయర్ కూపర్ కునోలీ 108 పరుగులతో సెకండ్ ప్లేస్ లో కొనసాగుతున్నాడు. కాగా ఐపీఎల్ చరిత్రలో ఒకే ప్రత్యర్థిపై అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాళ్ల లిస్టులో రోహిత్ ఇప్పుడు కొత్త రికార్డు సృష్టించాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌పై హిట్ మ్యాన్ ఇప్పటి వరకు 51 సిక్సర్లు కొట్టాడు. దీంతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై 50 సిక్సులు కొట్టిన మహేంద్ర సింగ్ ధోనీ పేరు ఉన్న రికార్డుని రోహిత్ బ్రేక్ చేసినట్లు అయింది. అలాగే విరాట్ కోహ్లీ చెన్నై సూపర్ కింగ్స్ జట్టుపై 48 సిక్సర్లతో ఈ జాబితాలో ఇంకా వెనకబడి ఉన్నాడు.

**ఒకే ప్రత్యర్థిపై అత్యధిక సిక్సర్లు:**

క్రిస్ గేల్ (పంజాబ్‌పై): 61
క్రిస్ గేల్ (కేకేఆర్ పై): 54
రోహిత్ శర్మ (ఢిల్లీపై): 51
ధోనీ ( ఆర్సీబీపై): 50
విరాట్ కోహ్లీ (సీఎస్కేపైపై): 48

కేవలం రన్స్ చేయడమే కాకుండా, రోహిత్ శర్మ సుమారు 176కు పైగా స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేయడం ఫ్యాన్స్ ని అలరిస్తోంది. ముంబై ఇండియన్స్ ఇన్నింగ్స్ ప్రారంభంలోనే ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడి జట్టుకు భరోసా కల్పిస్తున్నాడు. ముఖ్యంగా పుల్ షాట్లు, లాంగ్ ఆన్ దిశగా కొట్టే సిక్సులతో వాంఖడే స్టేడియంలో హోరెత్తించాడు. ఈ సీజన్‌లో రోహిత్ ఇదే ఫామ్‌ను కొనసాగిస్తే మరిన్ని రికార్డులు బ్రేక్ కావడం ఖాయమని క్రీడా పండితులు పేర్కొంటున్నారు. మరోవైపు కింగ్ కోహ్లీ కూడా అద్భుతమైన ఫామ్‌లో కనిపిస్తున్నాడు, రోహిత్ నెలకొల్పిన ఈ సిక్సర్ల రికార్డును అందుకోవడం కోహ్లీకి ఇప్పుడు సవాల్‌గా మారింది. హిట్ మ్యాన్ బ్యాటింగ్‌లో దూకుడుతో ముంబై జట్టుకు అదనపు బలాన్ని అందిస్తోంది. ఐపీఎల్ 2026లో ఆరెంజ్ క్యాప్ రేసులో రోహిత్, కోహ్లీ మధ్య పోటీ రాబోయే రోజుల్లో మరింత ఇంట్రెస్టింగ్ గా మారనుంది.

**CITIZENS TIMES TELUGU DAILY** Printed, Published and Owned by M.S.R.PATNAIK, D.NO.44-22-15/1, Near Ramalayam Veedhi, Rly New Colony,visakhapatnam-530016, Printing at Padmaja Printing Press, D.No.44-22-15/1, Near Ramalayam Veedhi, Rly New Colony, Visakhapatnam-530016, Andhra Published D.No.44-22-15/1, Near Ramalayam Veedhi, Rly New Colony, Visakhapatnam-530016, Chief Editor SANDEEP KUMAR, Cell No: 99664 47776 **RNI No: APTEL 28868/2009**